ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
శుక్రవారం 19 జనవరి 2024

కలెక్టర్ సస్పెన్షన్ కలకలం

అన్నమయ్య జిల్లా తొలి కలెక్టర్ పీఎస్ గిరీషాను కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. తిరుపతి పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశ్యంతో అధికార పార్టీ నాయకులే కలెక్టర్‌ను బలి చేశారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలన్న ఉద్దేశ్యంతో అధికార పార్టీ అనేక అక్రమాలకు పాల్పడింది. గతంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లు డూప్లికేట్ ఓటరు కార్డులను వేల సంఖ్యలో తయారు చేయించింది. ఈ ఓటర్లతో యథేచ్ఛగా ఇతర ప్రాంతాల నుంచి జనాలను పిలిపించి ఓట్లు వేయించుకుంది. అధికార పార్టీ చేసిన ఈ పాపం అప్పట్లో తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా, ఎన్నికల ఏఆర్‌వోగా ఉన్న గిరీషా మెడకు చుట్టుకుంది. దీంతో ఒక ఐఏఎస్ అధికారిని కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండు చేసింది. ప్రస్తుతం ఈ సంఘటనే సర్వత్రా చర్చనీయాంశంగా ఉంది. ఈ సంఘటనతో అధికారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

- అధికార పార్టీ నాయకులే కలెక్టర్‌ను బలి చేశారా..?
- సర్వత్రా చర్చ..
- అధికారుల్లో ఆందోళన





(రాయచోటి-ఆంధ్రజ్యోతి): సుమారు మూడు సంవత్సరాల కిందట జరిగిన తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక సందర్భంగా అధికార వైసీపీ పెద్దఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఉప ఎన్నిక కోసం సుమారు 50 మందికి పైగా ఎమ్మెల్యేలను పార్లమెంటు పరిధిలో దింపింది. పెద్ద సంఖ్యలో మంత్రులనూ ఇన్‌చార్జులుగా నియమించింది. ఇంత పెద్ద ఎత్తున బలగాలను దింపినా గెలుపుపైన కాకపోయినా.. మెజార్టీ మీద ఎక్కడో అనుమానాలు ఉండడంతో ప్రజలు ఓటు వేస్తే ఏమవుతుందో? ఏమో అనుకుని.. తమ మనుషుల చేతనే ఓట్లు వేయించుకోవాలని పథకం పన్నింది. దీంతో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని కొత్త సంప్రదాయాలకు తెరలేపింది. సాధారణంగా మనకెవరికైనా దొంగ ఓట్లు అంటే.. ఒకరి ఓటును మరెవరో.. వేయడం వరకే మనకు తెలుసు. అయితే వైసీపీ పుణ్యమా అని ఈ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసుకోవడానికి రాజకీయ పార్టీలకు కొత్త విద్యను పరిచయం చేసింది. గతంలో ఎన్నడూ ఎరుగని విధంగా డూప్లికేట్ ఓటరు కార్డులను తయారు చేసింది. ఈ కార్డులతో తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఓటర్లే కాకుండా పక్క రాష్ట్రం తమిళనాడు నుంచి కూడా ఓటర్లు వచ్చి ఓట్లు వేశారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సామ్రాజ్యం పుంగనూరు నియోజకవర్గం నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఓటర్లు వచ్చి యథేచ్ఛగా తమది కాని ఓటుహక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఓటింగ్ రోజు తమిళనాడుతో సహా బయట ప్రాంతాల నుంచి వచ్చిన దొంగ ఓటర్లతో వచ్చిన ప్రైవేటు బస్సులను ప్రతిపక్షాలు నిలిపేశాయి. డూప్లికేట్ ఓటు కార్డుతో ఉన్న పలువురిని పట్టుకుని పోలీసులకు అప్పగించాయి. (ఈ సంఘటనపై పోలీసులు పలువురిపై కేసులు నమోదు చేశారు.) ఈ సంఘటనలు ఆరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో హల్‌చల్ చేశాయి. ఈ సంఘటనలను మీడియాలో చూసిన రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఔరా జగనన్న ప్రజాస్వామ్యం అంటే.. ఇదేనా? అని చెవులు కొరుక్కున్నారు. ఆ తర్వాత ఈ డూప్లికేట్ కార్డుల గురించి, ఆ కార్డులతో పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన వ్యక్తులపై కేసుల అతీగతీ ఇప్పటి వరకు తెలియదు. ఈ సంఘటన ఇంతటితో ఆగిపోయి ఉంటే తిరుపతి ఎన్నిక సందర్భంగా ప్రజాస్వామ్యం అపహాస్యం గురించి మళ్లీ ప్రజలు చర్చించుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. అయితే ఆ రోజు తయారు చేసిన డూప్లికేట్ ఓటరు కార్డుల వెనుక ప్రస్తుత అన్నమయ్య జిల్లా కలెక్టర్, అప్పటి తిరుపతి మున్సిపల్ కమిషనర్, ఎన్నికల ఈఆర్‌వో గిరీషా ప్రమేయం ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం విచారించగా అనేక ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక సందర్భంగా సుమారు 30 వేల డూప్లికేట్ ఓటరు కార్డులను తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కార్డులు ఈఆర్‌వో గిరీషా లాగిన్ నుంచి డౌన్‌లోడు చేసినట్లు గుర్తించారు. దీని వెనుక అధికార పార్టీకి చెందిన ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఓ ప్రజాప్రతినిధి కొడుకు హస్తం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతానికి కలెక్టర్‌పైన సస్పెన్షన్ వేటు వేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ప్రజాప్రతినిధి కొడుకు కింది స్థాయి సిబ్బందిని లొంగదీసుకుని ఈఆర్‌వో లాగిన్‌ను ఉపయోగించుకుని వేల సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులను తయారు చేసినట్లు తెలిసింది. ఈ సంఘటన గురించే ప్రస్తుతం ఎక్కడ చూసినా చర్చ నడుస్తోంది. అధికార పార్టీ తమ ప్రయోజనాల కోసం అధికారులను బలి తీసుకుంటోందని పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అదే సమయంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఈ సంఘటనతో హడలిపోతున్నారు. ఒకవైపు ఓటర్ల తొలగింపు.. చేర్పులపై అధికార పార్టీకి చెందిన గ్రామ స్థాయి నుంచి పెద్ద నాయకులే అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాము చెప్పినట్లు ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓటర్లను తొలగించమని పలుచోట్ల అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారు. తాము చెప్పినట్లు వయస్సు లేకపోయినా ఓటరుగా నమోదు చేయమని కూడా ఒత్తిళ్లు తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంకట స్థితిలో అల్లాడిపోతున్న పలువురు అధికారులకు కలెక్టర్ సస్పెండు వ్యవహారం గుండెల్లో రాయి పడ్డట్లు అయిందని పలువురు పేర్కొంటున్నారు. డూప్లికేట్ ఓటరు కార్డుల తయారీకి బాధ్యుడిని చేస్తూ కలెక్టర్‌పై కఠిన చర్యలు తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం డూప్లికేట్ ఓట్లతో పలువురు దొంగ ఓట్లు వేశారని తెలిసినా.. ఆ ఎన్నికను ఎందుకని రద్దు చేయలేదని పలువురు పేర్కొంటున్నారు. ఎన్నికల సంఘం సైతం కేవలం అధికారుల గొంతు మాత్రమే కోసి ఈ డూప్లికేట్ కార్డుల తయారీలో ఉన్న ముఖ్య నాయకుల జోలికి వెళ్లడం లేదని పలువురు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఎవరెవరిపైన చర్యలు తీసుకుంటుందో..? వేచి చూడాల్సిందే.



భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ముక్కా అనుచరులు, పార్టీ కార్యకర్తలు



ముక్కా రూపానందరెడ్డి టీడీపీలో చేరిక

- 500 వాహనాలతో భారీ కాన్వాయ్

రైల్వేకోడూరు, జనవరి 18: వైసీపీ సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి గురువారం మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఉదయం 6 గంటలకు తన స్వగ్రామమైన ముక్కావారిపల్లె నుంచి తన సతీమణి వరలక్ష్మీ, కుమారులు ముక్కా విశాల్‌రెడ్డి, ముక్కా సాయివికాస్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో బయలుదేరి చిట్వేలి మండలం రాజుకుంట క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకుని 500 వాహనాల్లో భారీ కాన్వాయ్‌తో మంగళగిరి బయలుదేరి వెళ్లి అక్కడ చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ముక్కా రూపానందరెడ్డితో పాటు ఆయన తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి పార్టీలో చేరారు. వీరితో పాటు నందవరం అజయ్‌బాబు దంపతులు టీడీపీలో చేరారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న వైసీపీ కార్యకర్తలు, నాయకులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, టీడీపీ నాయకుడు వేమన సతీశ్, సీనియర్ నాయకుడు కట్టా గుండయ్యానాయుడు, తెలుగు యువత నాయకుడు బొక్కసం సునీల్, కట్టా బాలాజీ, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్న ముక్కా రూపానందరెడ్డి

రీసర్వే వేగవంతం చేయండి : జేసీ

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 18: జిల్లాలో జరుగుతున్న మూడో విడత రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులకు సూచించారు. గురువారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రీసర్వే, స్త్రీ సంక్షేమం, అంగన్వాడీల పనితీరు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రీసర్వే, జగనన్న సురక్ష హెల్త్ క్యాంపులు, ఆరోగ్యశ్రీ, వంటి కార్యక్రమాలు ప్రజలందరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ డాక్టర్ వైఎస్ఆర్ నూతన ఆరోగ్యశ్రీ కార్డుపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ల్యాండ్ సర్వే ఏడీ జయరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని తరిమేయండి

- ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యలు పట్టవు
- ప్రకృతి సంపదను లూటీ చేయడమే వారి పని
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కలకడ, జనవరి 18: ప్రజలంతా ఏకమై రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాన్ని తరిమివేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన కలకడ మండలం కోన పంచాయతీ బంగారువాండ్లపల్లె సమీపంలో మంజూరైన గ్రానైట్ క్వారీ పాండురాజుల గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ తమ హయాంలోనూ గ్రానైట్ క్వారీని ప్రారంభించే ప్రతిపాదనలు వచ్చినా అంగీకరించలేదన్నారు. ప్రస్తుతం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే పదవుల్లో ఉన్న వారికి ప్రజలకు సేవ చేయడం తెలియదని, ఇసుక, గుట్టలు, ప్రభుత్వ భూములను లూటీ చేస్తున్నారని విమర్శించారు. సమీప గ్రామ ప్రజలకు అనేక సమస్యలు వస్తాయని తెలిసినా క్వారీ ఏర్పాటు విషయంలో స్థానిక ఎమ్మెల్యే జ్ఞానం లేకుండా బినామీ పేర్లతో నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలు రాజ్యాలను పంచుకున్నట్లు అటవీ, మైనింగ్ శాఖ మంత్రి అండతో వీరు రెచ్చిపోయి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాల్మీకీపురం మండలం గండబోయినపల్లెలోనూ ఎమ్మెల్యే బంధువులు కంకర ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి స్థానికులకు అనేక ఇబ్బందులు కలిగేలా చేశారని ఆరోపించారు. ఇక్కడి గుట్ట ప్రాంతంలో తవ్వకాలు జరపకుండా తనతో పాటు స్థానిక నాయకులు అండగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్వారీ అనుమతిని రద్దు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బంగారువాండ్లపల్లె వాసు నల్లారి తమ సమస్యలను తెలిపారు. క్వారీ ప్రాంతం తమ నివాస గృహాలకు కేవలం 90 మీటర్ల దూరంలోనే ఉన్నందున రాళ్ల పేలుళ్ల వలన పల్లె మనుగడకే ప్రమాదముందని వాపోయారు. స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక పంపినందునే సమస్య వచ్చిందన్నారు. తమ ఇబ్బందులు గురించి గత ఏడాది మార్చిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కోర్టును సైతం ఆశ్రయించామని ఆయనకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్, నాయకులు పొత్తూరి ప్రభాకర్‌నాయుడు, బరకం శ్రీనివాసులరెడ్డి, తిరుపతినాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, బీవీ స్వామి, కాంతారావు, మల్లికార్జుననాయుడు, వాటర్‌షెడ్ రవి, చంద్రమోహన్, త్యాగరాజు, రెడ్డెప్ప, ఆనంద్‌రెడ్డి, జనార్ధన్‌గౌడ్, జిలానీ, నౌషాద్, ఇర్ఫాన్, ఖాజా, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.



క్వారీ గుట్టను పరిశీలిస్తున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లాలో 23,433 మందికి
  రూ.2,53,53,220 లబ్ధి
- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్ ఖాన్

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 18: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంతింటి కల నిజం చేస్తూ 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంటు అందించే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. రాయచోటి కలెక్టర్ నుంచి పాల్గొన్న జేసీ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కింద జిల్లాలో 23,433 మందికి రూ.2,53,53,220 వడ్డీ రీయింబర్స్‌మెంట్ అందించిందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన టీడీపీ నాయకులు

రాయచోటి టౌన్, జనవరి 18: తెలుగు వారి గుండె చప్పుడు, సంక్షేమ పాలనకు ఆద్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ ఎమ్మెల్యేలు, పలువురు టీడీపీ నాయకులు కొనియాడారు. రాయచోటిలో మాజీ ఎమ్మెల్యేలు రమేశ్‌రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు ఎన్టీఆర్ విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని కొనియాడారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత సీఎం ఎన్టీ రామారావు యుగపురుషుడు అని మదనపల్లె టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ తెలిపారు. గురువారం మదనపల్లె ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబునాయుడు ప్రజలకు సేవలందిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలుగు జాతి నిలువెత్తు ఆత్మగౌరవం స్వర్గీయ ఎన్టీఆర్ అని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి జి.శంకర్‌యాదవ్ తెలిపారు. ములకలచెరువు బస్టాండు సర్కిల్‌లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాజంపేటలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు పెద్దఎత్తున రాజంపేట పాతబస్టాండు ఏరియాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డీఆర్‌ఎల్ మణి, రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యానాయుడు, రాజంపేట పార్లమెంటు మహిళాధ్యక్షురాలు అనసూయమ్మ, మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు. రాజంపేట టీడీపీ నాయకుడు గంటా నరహరి సతీమణి గంటా చైత్ర అన్న క్యాంటీన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. టీడీపీ రాజంపేట నియోజకవర్గ నేత మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు, నగదు అందజేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు టీడీపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు.



రాయచోటిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం



మదనపల్లెలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న దొమ్మలపాటి రమేశ్, శ్రీరామ్‌చినబాబు, టీడీపీ నాయకులు



రాజంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

వాల్మీకిపురం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట షోకాజ్ నోటీసులతో మోకాళ్లపై కూర్చుని నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు



నోటీసులకు భయపడం

- సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తాం
- తేల్చి చెప్పిన అంగన్వాడీలు
- కొనసాగుతున్న సమ్మె

రాయచోటి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న తమకు నోటీసులు ఇచ్చి భయపెట్టాలని ప్రభుత్వం చూస్తోందని, అలాంటి బెదిరింపులకు భయపడేదే లేదని సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి 38వ రోజుకు చేరుకుంది. రాయచోటిలో అంగన్వాడీలు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. లక్కిరెడ్డిపల్లెలో రాష్ట్ర సీఐటీయూ పిలుపు మేరకు అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి ఐసీడీఎస్ అధికారులు సంజాయిషీ లెటర్లు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు సమ్మె చేపట్టి దాదాపు ఒకటిన్నర నెల కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ రెండుసార్లు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయమన్నారు. మదనపల్లె ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరవధిక సమ్మె 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానం చెప్పాల్సిన చివరిరోజు కావడంతో అంగన్వాడీలు మూకుమ్మడిగా ప్రభుత్వానికి సంజాయిషీ పత్రాలు పంపించారు. తమ డిమాండ్ల సాధనలో ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు తంబళ్లపల్లె మూడురోడ్ల కూడలిలో సమ్మె శిబిరం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శిబిరం నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని, జీవో నెం-2 రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఐసీడీఎస్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి షోకాజు నోటీసులకు సమాధాన పత్రాలను ఐసీడీఎస్ అధికారులకు అందచేశారు. వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులు పట్టుకుని మోకాళ్లపై కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. చేస్తున్న శ్రమకు ప్రతిఫలం అడుగుతుంటే కనీసం చలనం లేని ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామన్నారు. సీఎం జగన్ దిగి వచ్చి అంగన్వాడీల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. రైల్వేకోడూరులో అంగన్వాడీలు తమకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇస్తూ ఐసీడీఎస్ అధికారులకు లెటర్లు అందచేశారు.



తంబళ్లపల్లెలో షోకాజు నోటీసులకు సమాధాన పత్రాలు చూపుతున్న అంగన్వాడీలు

వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను సొంత జిల్లాలోనే దెబ్బకొట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పది అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలను వైసీపీ దక్కించుకుంది. అనంతరం నాలుగున్నరేళ్ల పాలనలో టీడీపీ అధినేత సహా పలువురు ప్రతిపక్ష నేతలతో పాటు ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసింది. జిల్లా వాసులు సైతం జగన్‌పాలనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు చంద్రబాబు కడప జిల్లాపై ప్రత్యేక గురిపెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా నేడు కమలాపురంలో రా.. కదలిరా బహిరంగ సభ నిర్వహించనున్నారు. సీఎం జగన్‌కు ఆయన సొంత గడ్డపై నుంచే చంద్రబాబు నాయుడు ఎన్నికల సవాల్ విసరనున్నారు.

కడపపై చంద్రబాబు గురి





- మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా ప్లాన్
- నేడు కమలాపురంలో 'రా.. కదలిరా..' బహిరంగ సభ
- హాజరుకానున్న చంద్రబాబు నాయుడు
- లక్ష మంది జన సమీకరణ
- ఏర్పాట్లు పూర్తి

(కడప-ఆంధ్రజ్యోతి): విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో పులివెందులకు సాగునీరు ఇచ్చారు. రాయలసీమలో బాబు హయాంలోనే ప్రాజెక్టుల పని శరవేగంగా సాగింది. జగన్ సీఎం అయిన తరువాత సాగునీటి ప్రాజెక్టులు చతికిలపడ్డాయి. దీంతోపాటు అభివృద్ధి లేకపోవడం, పన్నుల బాదుడు కారణంగా ఇతర ప్రాంతాల్లో ఎలాగైతే వ్యతిరేకత ఉందో సొంత జిల్లాలోనూ జగన్ పార్టీపై వ్యతిరేకత ఉందంటారు. ఈ నేపథ్యంలో జిల్లా టీడీపీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేసేందుకు కేడరులో ఊపు తెచ్చేందుకు శుక్రవారం కమలాపురంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో రా..కదలిరా పేరిట బహిరంగసభ నిర్వహిస్తున్నారు.

గత ఏడాది జిల్లాలో లోకేశ్ యువగళం పాదయాత్ర, బహిరంగసభలు.. చంద్రబాబు పులివెందుల సభ సూపర్ సక్సెస్ అయ్యాయి. వాటన్నింటిని తలదన్నేలా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కేడరులో కసి రగిలించి ఎన్నికల యుద్ధానికి సమాయత్తం చేస్తున్నారు. సీఎం సొంత జిల్లాలో జరిగే సభను టీడీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇక్కడ భారీ జన సమీకరణతో బహిరంగసభ నిర్వహించి సొంత గడ్డలోనే జగన్‌కు సవాల్ విసరనున్నారు. ఇక సీఎం గడ్డపై జరిగే చంద్రబాబు సభకోసం రాష్ట్రంలో మిగతా జిల్లాలు ఆసక్తిగా చూస్తుంటారు. అందుకే జన సమీకరణ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నియోజకవర్గాలకు పరిశీలకులను పంపించి జనసమీకరణకు ప్లాన్ చేశారు. లక్ష మందిని సభకు తీసుకురావాలని టీడీపీ భావిస్తోంది.

చంద్రబాబు ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో జైలుకెళ్లిన తరువాత తొలిసారి చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనకు వస్తున్నారు. చంద్రబాబు ఏం మాట్లాడతారా అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. యువగళం పాదయాత్రలో లోకేశ్ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అవినీతి చిట్టా విప్పి వారికి నిక్‌నేమ్ పెడుతూ వచ్చారు. ఎమ్మెల్యేల అవినీతిని పూసగుచ్చినట్లు వివరించడంతో జనానికి బాగా కనెక్ట్ అయింది. ఇప్పుడు చంద్రబాబు బహిరంగ సభకు హాజరవుతున్నారు. నేటి బహిరంగసభలో ఏ ఎమ్మెల్యేల అవినీతి బయటపెడతారో, వారికి ఎలాంటి పేరు పెడతారోనని జనాల్లో ఆసక్తి నెలకొంది. కేడరులో జోష్ నింపడంతో పాటు వైసీపీ అక్రమాలను జనాలకు చంద్రబాబునాయుడు వివరించనున్నారు.

చంద్రబాబు పర్యటన ఇలా

చంద్రబాబునాయుడు బహిరంగసభ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం కానుంది. చంద్రబాబు ప్రత్యేక హెలిక్యాప్టరులో వేదిక వద్దకు వస్తారు. హెలిక్యాప్టరు కావడంతో 4.45లోపు బహిరంగసభ పూర్తి చేయాలని టీడీపీ భావిస్తోంది. కార్యక్రమానికి టీడీపీతో పాటు జనసేన నాయకులు హాజరుకానున్నారు.

ఏర్పాట్లు పూర్తి

బహిరంగసభకు వచ్చే జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభ వేదికతో పాటు హాజరయ్యే వారి కోసం కుర్చీలు, బారికేడ్లు, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. చంద్రబాబు హెలిక్యాప్టరులో వస్తుండటంతో ప్రత్యేకంగా హెలిప్యాడ్ సిద్ధం చేశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జమ్మలమడుగు ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, బహిరంగ సభ పరిశీలకులుగా వచ్చిన కర్నూలు జిల్లాకు చెందిన ఏరాసు ప్రతాప్‌రెడ్డి తదితరులు గురువారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.



ముస్తాబవుతున్న సభావేదిక



కమలాపురంలో సీఎస్ఐ చర్చి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లు



ముఖ్య నాయకుల కోసం సిద్ధమైన కుర్చీలు

ఆర్థిక బకాయిలు చెల్లించాలని
నేడు యూటీఎఫ్ నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజా

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 18 : ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపుల్లో అలసత్వాన్ని నిరసిస్తూ యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. గురువారం కడప నగరం యూటీఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం అధికారంలోకి రాక ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలను సకాలంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ వాటి చెల్లింపు చేయకుండా ఉద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారని ఆరోపించారు. అందుకు నిరసనగా చెవిలో పువ్వులతో శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప మహావీర్ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రవికుమార్, ఎజాజ్ అహ్మద్, ప్రభాకర్, జి.వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, శివశంకర్, జావీద్ పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న రవిచంద్రబాబు

సుండుపల్లె, జనవరి 18: మామిడి రైతులు పూత, పిందె దశల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు తెలిపారు. సుండుపల్లెలో గురువారం ఉద్యాన శాఖ, నాబార్డు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామిడిలో పూతరాని తోటల్లో మొగ్గలు ఉత్తేజపరిచి పూతరావడానికి, ఆడ పూల శాతం పెరగడానికి వినియోగించాల్సిన మందులను రైతులకు తెలియజేశారు. తెల్లపూత దశలో ఉన్నప్పుడు ఎటువంటి మందులు పిచికారీ చేయరాదని తెలిపారు. అనవసర మందులు పిచికారి చేస్తే మామిడిలో కాపు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సుండుపల్లె ప్రాంతంలో మామిడి తోటలు అధికంగా ఉన్నాయని, ప్రతి రైతు అధికారుల సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌వో సురేశ్‌బాబు, ఆర్‌హెచ్‌జీబీహెచ్‌ఎస్‌ఎస్ జనరల్ సెక్రటరీ బీవీ రత్నం, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు
సుండుపల్లె విద్యార్థిని ఎంపిక



జాహ్నవిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

సుండుపల్లె, జనవరి 18: జాతీయ స్థాయి 45వ హ్యాండ్‌బాల్ పోటీలకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జాహ్నవి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయన్న తెలిపారు. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-19 హ్యాండ్‌బాల్ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జాహ్నవి ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీడీ రాధారాణి, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు.

సంక్రాంతి ఆదాయంలో
జిల్లా ఫస్ట్ మైదుకూరు డిపో

మైదుకూరు, జనవరి 18: సంక్రాంతి పండుగల్లో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చి జిల్లాలోనే అధిక ఆదాయం మైదుకూరు డిపో పొందిందని డిపో మేనేజరు శ్రీనివాసులరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిపోలో 52 సర్వీసులతో పాటు 6 ప్రత్యేక బస్సులు నడిపి 24,775 కిలోమీటర్లు తిప్పి 12.64 లక్షలు ఆదాయం కార్మికులు సమకూర్చి, 51.03గా ఈపీకే సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన కార్మికులను అభినందించారు.

రాష్ట్రంలో రావణ పాలనకు తెరదించాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి



దేవునికడపలో మీడియాతో మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

కడప (మారుతీనగర్), జనవరి 18: రాష్ట్రంలో రావణపాలనలా సాగుతున్న జగన్‌రెడ్డి పారిపాలనకు ప్రజలు తెరదించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి సారథ్యంలో గురువారం జిల్లాలోని ప్రముఖ దేవాలయాలకు పట్టు వస్త్రాలు, కాషాయ జెండాల పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా తొలుత దేవునికడపలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయం వెలుపల ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. అయోధ్యలో ఈనెల 22వ తేదీన అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న శ్రీరాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కొంతమంది రాజకీయ నాయకులు పనిగట్టుకుని రాజకీయరంగు పులమడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పేద ప్రజలు పన్నులు కట్టలేక అల్లాడిపోతున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ గతి తప్పిందన్నారు. రైతులు, చేనేతన్నలు, మత్స్యకార్మికుల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయన్నారు. రాష్ట్రంలోని పేదల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించి 25 లక్షల ఇళ్లు మంజూరు చేసినా ఇంతవరకూ రెండున్నర లక్షల ఇళ్లు కూడా నిర్మించలేక చతికిల పడ్డాడని ఎద్దేవా చేశారు. పైపెచ్చు ఆ ఇళ్లకు జగనన్న కాలనీలంటూ పేరుపెట్టుకొని భూములను కబ్జా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు.

ఆయనే సారాయి అమ్ముతాడు... ఇసుక అమ్ముతాడు.. ఉద్యోగులకు జీతభత్యాలివ్వడు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడు. కాంట్రాక్టర్లకు బిల్లులివ్వడు... మతసామరస్యాన్ని కాపాడడు... ఎర్రచందనాన్ని కూడా వదలిపెట్టకుండా అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ పద్మనాభ స్వామికి ఒక నేలమాళిగవుంటే మన జగన్‌రెడ్డి స్వామికి ఎన్ని ఉన్నాయో తెలియడం లేదన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నా కరువు లేదనే విధంగా జగన్‌రెడ్డి పాలన సాగుతున్న తీరు దారుణమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం హీరో నరేంద్రమోదీ పలు పథకాలను ప్రవేశ పెడుతున్నప్పటికీ అవి ప్రజలకు చేరనీయకుండా విలన్ లాగా జగన్‌రెడ్డి అడ్డుపడుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం కావాలనేదే నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. అయోధ్యలో ఈనెల 22న శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ జరుగనున్న దృష్ట్యా రాష్ట్రంలోని పాఠశాలలకు ఆ రోజు సెలవు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సుబ్బారెడ్డి, మునగా సతీశ్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, బొమ్మన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5,19,450 నగదు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

పోరుమామిళ్ల, జనవరి 18 : పోరుమామిళ్ల సమీపంలోని మల్లకతవ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి బిల్లులు లేకుండా నగదు తీసుకెళుతున్న పొద్దుటూరుకు చెందిన కొండయ్య అనే బట్టల వ్యాపారి నుంచి రూ.2,69,450, అలాగే వనిపెంటకు చెందిన పెద్ద మస్తాన్ నుంచి రూ.2.50 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా వారిద్దరి వద్ద రశీదులు లేకుండా నగదు ఉండడంతో స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంటుకు పంపామన్నారు.



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కడపలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, టీడీపీ నాయకులు హరిప్రసాద్, అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, ఉమాదేవి, దుర్గాప్రసాద్ తదితరులు

కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

కడప జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ శైలజ

రామాపురం, జనవరి 18: కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని కడప జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ శైలజ తెలిపారు. రామాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తులు ఎంతమంది ఉన్నారో గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి గుర్తించాలన్నారు.

మండల వ్యాప్తంగా ఎంతమంది వ్యాధిగ్రస్తులున్నారో స్థానిక వైద్యాధికారులు వినోద్‌కుమార్, దివ్యశ్రీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠువ్యాధి కలిగిన వారికి మందులు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. ఈరోజు 20 మంది అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పిలిపించి వైద్య పరీక్షలు చేయగా రెండు కేసులు బయటపడినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు వినోద్‌కుమార్, దివ్యశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీనివాస కల్యాణం

ముగిసిన సురభి నాటకోత్సవాలు



శ్రీనివాసకల్యాణం నాటకంలోని ఓ సన్నివేశం


పులివెందుల, జనవరి 18: సురభి కళాకారులు ప్రదర్శించిన శ్రీనివాసకల్యాణం నాటకం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పులివెందుల గరండాల్ రివర్ ఫ్రంట్‌లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సురభి నాటకోత్సవాలు గురువారం ముగిశాయి. 13వ తేదీ నుంచి ప్రతిరోజూ వరుసగా.. భక్తప్రహ్లాద, పాతాళభైరవి, బాలనాగమ్మ, శ్రీనివాసకల్యాణం తదితర నాటకాలు ప్రదర్శించారు. తమ మేకప్, లైటింగ్, బ్యాక్‌గ్రౌండ్ సెట్టింగ్స్‌తో పాటు కళాకారుల ప్రతిభకు ఇక్కడి ప్రజలు ఆశ్చర్యపోయారు. సురభి నాటక రంగ ఖ్యాతిని చాటి చెప్పేలా ప్రదర్శనలు సాగుతుండడంతో ఆద్యంతం చూసి ఆనందించారు. గురువారంతో సురభి నాటకోత్సవాలు ముగిశాయి.

సీమ అభివృద్ధిని విస్మరించిన పాలక, ప్రతిపక్షాలు



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు

బద్వేలు, జనవరి 18 : పాలకుల నిర్లక్ష్యం కారణంగా సీమ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమకు రావాలసిన ప్రత్యేక ప్యాకేజీ నీళ్లు, నిధులు, నియామకాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఉక్కు పరిశ్రమకై ప్రజాసంఘాలను కలుపుకుని బలమైన ఉద్యమాన్ని నిర్మించే దిశగా గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక పనిచేస్తుందన్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్న 11 జిల్లాలకు కడప కేంద్ర బిందువుగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అంతకుముందు తనను గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్‌గా, కోకన్వీనర్‌గా ఓబయ్య, నియోజకవర్గ అధ్యక్షుడిగా చంద్రశేఖర్, కార్యదర్శిగా జకరయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, నారాయణ, ఈశ్వర్, కళ్యాణ్, రాజేష్, ఏరియా కార్యవర్గ సభ్యులు బాబు, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



బట్టల షాపులో పనిచేయుటకు
కడప మురళీ హ్యాండ్‌లూమ్ షాపులో పనిచేయుటకు లేడీస్ & జంట్స్‌కావలెను. జీతం:లేడీస్-8000 to 15000, జంట్స్-10000 to 15000 వరకు. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, సంప్ర.వై.వి.స్ట్రీట్(జె.ఎం.స్ట్రీట్) సెల్: 94409 56331
Ajc-176322

పాసుపోర్టు పోయినది
షేక్ మొహమ్మద్ హనీఫ్ తండ్రి హిమామ్ కాసీమ్, రాఘవరాజపురం పోస్ట్, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియన్ పాస్‌పోర్టు నెం. S2673353 రాఘవరాజపురం నుండి రైల్వేకోడూరుకు మోటార్ బైక్‌లో వెళుతుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

CHANGE OF NAME
I, Syed Mabasha S/o Syed Abdul Khadar M/o Syed Shahajadi (Old Name) R/o D.No. 7/2175-3, Sanjeeva Nagar, Proddatur Post and Mandal, YSR Kadapa District, A.P. changed my name as Shaik Mabasha S/o Shaik Abdul Khadar M/o Shaik Shahadad Bee
AJC-000

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 150694

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

బాడుగకు ఇవ్వబడును
కడప నగరంలో క్రొత్త బైపాస్, వై.ఎస్.ఆర్. విగ్రహం సర్కిల్ దగ్గర రాజంపేట రోడ్డు, పద్మావతి నగర్ వద్ద 100x70 అడుగులుగల స్థలం, చుట్టూ ప్రహరిగోడ, లోపల 16x50 అడుగులుగల షెడ్డు బాడుగకు ఇవ్వబడును. బాత్‌రూమ్, వాటర్ సౌకర్యము కలదు. సెల్ : 92478 10338
Ajc-000

క్యాషియర్స్ కావలెను
కడప బకెట్ బిరియాని రెస్టారెంట్ నందు పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ పనిచేయుటకు క్యాషియర్స్ కావలెను. కడప లోకల్ వారికి ప్రాధాన్యత Cont. : 98667 68892, 98850 10546
Ajc-176323

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

● ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు



రాయచోటిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రమేశ్‌కుమార్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, జనవరి 18: తెలుగు వారి గుండె చప్పుడు, సంక్షేమ పాలనకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యేలు రమేశ్‌కుమార్ రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు ప్రసాద్‌బాబు తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి వారు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు అనుంపల్లె రామ్‌ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీంద్రనాయుడు, నాయకులు మడితాటి రంగారెడ్డి, గల్ఫ్ విభాగం అధ్యక్షుడు నాగార్జున నాయుడు, కసినేని మహేందర్‌నాయుడు, గుర్రం సుబ్బయ్యనాయుడు,బాలకృష్ణసుబ్బారెడ్డి, రమణారెడ్డి, రామ్మోహన్, అనిల్‌కుమార్, వతన్ నిస్సార్, ఎస్ఎండీ రఫీ, కేసినేని శ్రీహరినాయుడు, ఎద్దుల లక్ష్మీప్రసాద్, ముబారక్, సునీల్‌రాయల్, సతీశ్‌రాయల్, కిశోర్, నరేశ్, మణి, అనిల్, అరవింద్, సురేంద్ర, రెడ్డప్ప నాయుడు, రఘునాథనాయుడు పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేటలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున రాజంపేట పాతబస్టాండు ఏరియాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డీఆర్ఎల్ మణి, రూరల్ అధ్యక్షులు సుబ్బనరసయ్యనాయుడు, రాజంపేట పార్లమెంటు మహిళాధ్యక్షురాలు అనసూయమ్మ, మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమ కుమారి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ టీడీపీ నాయకులు బాపనయ్యనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లనాయుడు, మహిళా నేత జ్యోతి, క్లస్టర్ ఇన్‌చార్జి రెడ్డయ్యనాయుడు, రమణరాజు, కొండయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంటా చైత్ర అధ్వర్యంలో ఘనంగా నివాళి

రాజంపేట టీడీపీ నాయకుడు గంటా నరహరి సతీమణి గంటా చైత్ర తన చిన్నారి పిల్లలతో కలిసి అన్న క్యాంటీన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బనరసయ్యనాయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి, సిద్దవటం నాయకులు నాగమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో

టీడీపీ రాజంపేట నియోజకవర్గ నేత మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజంపేటలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు, నగదు అందజేశారు.

సుండుపల్లె: తెలుగు జాతి జీవన గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పలువురు టీడీపీ నాయకులు కొనియాడారు. సుండుపల్లెలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్ప, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శివకుమార్ నాయుడు, సీనియర్ నాయకులు దామోదర్ నాయుడు, ప్రసాద్‌రాజు, వెంకటేశ్వర్లునాయుడు, వెంకటరమణ, రామాంజులు, ప్రతాప్‌రెడ్డి, మాలేపాటి సురేశ్ నాయుడు, ఎర్రంరెడ్డి పాల్గొన్నారు.

సిద్దవటం: స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బాకరాపేట పోలీసు బెటాలియన్ ఎదురుగా రామాలయం గుడి వద్ద టీడీపీ నాయకుడు మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి దశరథరామనాయుడు, రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు, రామచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిట్వేలి: ప్రజల గుండెల్లో నిలిచిపోయిన చిరస్మరణీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ సీనియర్ నాయకుడు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయులు అన్నారు. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, నరసింహులు, ధనుంజయ, యువనాయకులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: టీడీపీ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడు సహకారంతో గురువారం మైనార్టీ నాయకుడు పఠాన్ మౌలా ఆధ్వర్యంలో ఎన్టీర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరాజు, టీడీపీ బాషా, మహిళా నాయకురాలు బాలు ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: తెలుగు జాతి ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఆర్.రమేశ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ఆర్ స్వగృహంలో గురువారం ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు తెలిపిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ షఫినాయక్, మన్సూర్ బాషా, గౌస్‌పీర్, చంద్రాయుడు, ఇస్మాయిల్, అజంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి: మండల కేంద్రంలో గల టీడీపీ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాయకులు ఆంజనేయరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రమేష్‌బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

పెనగలూరు: దివంగత సీఎం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె.కళాచంద్ర, కె.పెద్దకృష్ణయ్య, దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ అరవపల్లె బజారులో ఎన్టీర్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర బీసీ నాయకుడు తాటి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో గురివిగారి వెంకటరమణ (బంకురమణ), చామంచి, పెంచలయ్య, సుబ్బరాయుడు, బుర్ర సుబ్బరాయుడు, గంగనపల్లి శ్రీనివాసులు, టీఎస్ఎస్ఎఫ్ వేణు, కానకుర్తి వెంకటయ్య, మోడపోతుల రాము, చుక్కా యానాది, జ్యోతి శివ, గౌస్‌బేగ్, గంధం గంగాధర్, తుంటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: మండల కేంద్రంలోని ఒంటిమిట్టలో ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కోదండరామాలయం వెనుక భాగంలో ఉన్న టీడీపీ జెండా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణ, కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ, వీరాంజనేయరెడ్డి, శ్రీహరి, కిరణ్‌స్వామి, మామిళ్ల ఈశ్వరయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



రాజంపేట అన్న క్యాంటీన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గంటా చైత్ర



రైల్వేకోడూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



నందలూరులో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



ఒంటిమిట్టలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



రాజంపేటలో కుసుమకుమారి, తదితరులు...



పెనగలూరులో నివాళులర్పిస్తూ...

అజయ్‌బాబు టీడీపీలో చేరిక



అజయ్‌బాబును పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

రాజంపేట, జనవరి 18: రాజంపేట ఉర్దూ కళాశాల ప్రిన్సిపల్ నందవరపు అజయ్‌బాబు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఉద్యోగానికి రాజీనామా చేసి తదనంతరం విజయవాడకు వెళ్లి పార్టీ అధినేత సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీ అధినేత ఆహ్వానించారు. అజయ్‌బాబుతో పాటు ఆయన శ్రీమతి నందవరపు సునంద, వారి కుమారుడు డాక్టర్ నందవరపు అఖిల్ కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో అజయ్‌బాబు రెండుసార్లు ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. వారి సతీమణి పుల్లంపేట జడ్పీటీసీ స్థానానికి టీడీపీ తరపున పోటీ చేశారు. నియోజకవర్గ నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు, రూపానందరెడ్డి తదితర నాయకులను కలుపుకొని ముందుకెళ్తానన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న గంగాదేవి తదితరులు

రైల్వేకోడూరు,జనవరి 18: మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని రైల్వేకోడూరు జడ్పీటీసీ సభ్యురాలు పాళెంకోట రత్నమ్మ తెలిపారు. గురువారం పట్టణంలోని గిరిజాలేన్‌లో నెహ్రూ యువకేంద్ర ఉమ్మడి కడప జిల్లా అధికారి కె.మణికంఠ ఆదేశాల మేరకు జాతీయ యువజన వారోత్సావాల్లో భాగంగా గ్లోబుల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంటు డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటికే పరిమితం కావడం చూశామని, ప్రస్తుతం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి మెమెంటోలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి, టైలరింగ్, మగ్గం వర్క్స్ శిక్షకులు గంగాదేవి, భవాని, పద్మావతి, తనూజ తదితరులు పాల్గొన్నారు.

దళితుల వ్యతిరేకి సీఎం జగన్

● కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్

రైల్వేకోడూరు, జనవరి 18: దళితుల వ్యతిరేక సీఎంగా జగన్ నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. గురువారం రైల్వేకోడూరులోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు, ఆలోచనలకు వైసీపీ తూట్లు పొడిచిందన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు తామే వారసులం అని చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పాగా వేసిందన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణలను అడ్డుకోవాలి

● వీఆర్వోకు వినతిపత్రం అందజేసిన గ్రామస్థులు



వీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సుండుపల్లె, జనవరి 18: ఆక్రమణల నుంచి శ్మశానవాటికను కాపాడాలని సుండుపల్లె-1 ఇన్‌చార్జ్ వీఆర్వో రవికి వినతి పత్రాన్ని అందజేసినట్లు అగ్రహారం గ్రామస్థులు తెలిపారు. మండల కేంద్రంలోని అగ్రహారం సమీపంలో పెట్రోలు బంకు వద్ద హిందువుల శ్మశానవాటికను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇప్పటికే శ్మశానవాటికతో పాటు దాని సమీపంలోని ప్రభుత్వ భూమిని కొంతమంది చదును చేసేశారన్నారు. వ్యవసాయం పేరుతో చదును చేసి ప్లాట్లు వేసి విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీశ్, టీడీపీ నాయకుడు మాలేపాటి సురేశ్‌నాయుడు, స్థానికులు రామకృష్ణారెడ్డి, ప్రభాకర, వెంకటరమణ, తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన పోలీసులు

నందలూరు, జనవరి 18: పురుగుల మందు తాగి మరణించేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడి స్థానిక పోలీసులు మానవత్వం చాటుకున్నారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం గోగులపల్లి గ్రామానికి చెందిన పెనమలూరు రమణయ్య అనే వ్యక్తి 17న మధ్యాహ్న సమయంలో వ్యక్తిగత కారణాల వల్ల పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో చనిపోవడానికి పొలాలకు వాడే పురుగుల మందు తీసుకొని వెళ్లిపోయారు. దీనిపై రమణయ్య భార్య శ్రీదేవి స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వగా, వారు వెంటనే స్పందించి పై అధికారుల అనుమతితో రెండు బృందాలుగా ఏర్పడి తప్పిపోయిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అదే రోజు అతని ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఏఎస్ఐ శంకర్ నాయక్ తెలియజేశారు.

హుండీ ఆదాయం రూ.1.86 లక్షలు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18: మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి హుండీని గురువారం దేవాదాయశాఖ అధికారి జనార్థన్ అధ్యక్షతన లెక్కించారు. రూ.1,86,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి రవీంద్రరాజు తెలిపారు. అక్టోబరు 19 నుంచి జనవరి 18 వరకు హుండీ ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సామాల నరసింహారెడ్డి, అనంతపురం, చౌటపల్లె సర్పంచులు నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, సుబ్బయ్య, అర్చకులు పాల్గొన్నారు.

'రా కదలిరా' సభ విజయవంతానికి పిలుపు

సుండుపల్లె, జనవరి 18: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు జిల్లా సుల్లూరుపేటలో జరిగే 'రా కదిలిరా' సభను విజయవంతం చేయాలని టీడీపీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు యలమల భగవాన్‌సహయరెడ్డి కోరారు. గురువారం అక్కడి అసెంబ్లీ ఇన్‌చార్జ్ సుబ్రమణ్యంను కలసి సన్మానించినట్లు ఆయన తెలిపారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించామన్నారు. పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు ఈ సభకు తరలిరానున్నారని. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తాగునీటి సమస్యకు మరమ్మతులు

నందలూరు, జనవరి 18: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని డీఎంసీ మెయిన్ రోడ్డు, జెండామాను వీధి, హరిజనవాడ తదితర ప్రాంతాలకు నీరు సరఫరా చేసే పైపులు పలుచోట్ల పగిలిపోయాయి. దీంతో గురువారం ఉదయం సర్పంచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునఃరుద్ధరించారు. ఒక ప్రాంతంలో రిపేరు చేసి నీటి సరఫరాను అందించారు. మిగిలిన ప్రాంతాలకు నీరు వదిలేలా సిబ్బంది పనిచేస్తున్నారు. మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయి నీటి సరఫరా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ మరమ్మతులతో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో అతికారి కృష్ణ విస్తృత పర్యటన



నరసన్నగారిపల్లె గ్రామంలో అతికారి కృష్ణకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఒంటిమిట్ట, జనవరి 18: మండల కేంద్రంలోని ఒంటిమిట్ట కోదండరామాలయం నుంచి పెద్ద ఎత్తున యువకులతో బైక్‌ర్యాలీ నిర్వహించి మండలంలోని పెద్దకొత్తపల్లె, నరసన్నగారిపల్లె గ్రామాల్లో జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ విస్తృతంగా పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిని బలపరచాలని, పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పెద్దకొత్తపల్లె, నరసన్నగారిపల్లె గ్రామాల్లో పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామమంతా కలియదిరిగి వీధుల్లోని సమస్యలు తెలుసుకొని అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనపై ప్రతిఒక్కరూ నడుం బిగించి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున జనసేన యువకులు, నాయకులు, చలపాటి చంద్ర పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి ఓదార్పు

సిద్దవటం, జనవరి 18: సిద్దవటం గ్రామానికి చెందిన పెద్దరాముడు అకస్మాత్తుగా మృతి చెందడంతో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ గురువారం వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం వారికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

హౌసింగ్ ఏఈపై మండిపడ్డ ఆర్బీకే చైర్మన్

గుర్రంకొండ, జనవరి 18: జగనన్న గృహ పథకంలో ఇళ్లు నిర్మించుకొని నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు తిప్పుకొంటున్నారని ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి ఏఈ కనకరాజుపై మండిపడ్డారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు విషయాలపై ఆరా తీశారు.

ఘనంగా ప్రసాద్‌బాబు జన్మదిన వేడుకలు



ప్రసాద్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి

రాయచోటిటౌన్, జనవరి 18: టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు జన్మదిన వేడుకలను గురువారం రాయచోటి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు గడికోట ద్వారకనాథరెడ్డి, రమేశ్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ నేత సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, మండల మాజీ ఉపాధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని ప్రసాద్‌బాబుకు కేక్ తినిపించారు. అలాగే దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లె, ఇందుకూరుపల్లెల్లో ప్రసాద్‌బాబు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాయచోటిలోని మఖాన్ వద్ద ప్రసాద్‌బాబు జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైభవంగా నిర్వహించారు. బాణాసంచా పేలుళ్లు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికిన అనంతరం మైనార్టీ మత పెద్దలతో మఖాన్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మండల వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్, సైపుల్లా, సిద్దయ్య, బాలచంద్ర యాదవ్, రవి, వాజిద్, బీసీ నాయకులు, మైనార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అక్రమంగా పైపు లైను వేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు

రామాపురం, జనవరి 18: తమ పొలంలో అన్నదమ్ముల బిడ్డలు పైపులైన్ వేస్తున్నారని గురువారం రామాపురం పోలీసుస్టేషన్‌లో సోమరాజు రాజేంద్రప్రసాద్‌రాజు ఫిర్యాదు చేశాడు. ఆయన కథనం మేరకు.. లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామం సింగరాజుగారిపల్లెకు చెందిన సోమరాజు రాజేంద్రప్రసాద్ రాజు తనకు మండలంలోని బండపల్లె గ్రామ సర్వే నెం.1346/1లో 4.02 ఎకరాల భూమి ఉన్నదని, అప్పట్లో తహసీల్దారు డీకేటీ పట్టా ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన తమ్ముని కుమారులైన విజయకుమార్‌రాజు, రవీంద్రకుమార్ రాజు తనపై దౌర్జన్యం చేస్తున్నారని, తన భూమిలో పైపులు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై ముందుగానే రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరాడు.

ఎన్ని నోటీసులిచ్చినా భయపడే ప్రసక్తే లేదు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 18: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడే ప్రసక్తే లేదని ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు. గత 37 రోజులుగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సంజాయిషీ ఇవ్వాలని ప్రభుత్వం కోరిందని రాష్ట్ర సీఐటీయూ పిలుపు మేరకు ర్యాలీగా వెళ్లి ఐసీడీఎస్ అధికారులకు లెటర్లు అందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ప్రభావతి, సీఐటీయూ నాయకులు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు మండలాలకు చెందిన అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రాజంపేటలో అంగన్‌వాడీల దీక్షలు



రాజంపేటలో కరపత్రాలు చూపుతూ ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

రాజంపేటటౌన్, జనవరి 18: రాజంపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమం గురువారం 38వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లను నిరసిస్తూ అందుకు సంబంధించిన పత్రాలను చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేశారు. వెనువెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని లేదంటే తమ ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రవికుమార్ తదితరులు అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు.

ఎస్మాకు సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు

రైల్వేకోడూరు, జనవరి 18: అంగన్వాడీలు, ఆయాలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం 38 రోజులుగా సమ్మె బాటపట్టిన విషయం విధితమే. ఇటీవల జీవో-2ను ప్రభుత్వం విడుదల చేసి ఎస్మా ప్రయోగించినా అంగన్వాడీలు, ఆయాలు బెదరకుండా సమ్మెను కొనసాగించారు. షోకాజు నోటీసులు జారీ చేసినా వెనక్కు తగ్గలేదు. అనంతరం అంగన్వాడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మీ, రైల్వేకోడూరు అంగన్వాడీ సంఘం అధ్యక్షురాలు రమాదేవిలు మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు అంగన్వాడీ సంఘం నాయకురాళ్లు పద్మ, లీలా, శిరీషా, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



హత్యకేసులో 11 ఏళ్ల జైలు శిక్ష



వీరేష్‌ను జైలుకు తరలిస్తున్న పోలీసులు

చిత్తూరు లీగల్, జనవరి 18: హత్యకేసులో ఓ ముద్దాయికి న్యాయమూర్తి 11 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. చిత్తూరు నగరం వరిగపల్లి వద్ద ఉన్న జేఎంసీ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన రాములు, కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా జూకూరువాసి వీరేష్ పనిచేస్తున్నారు. 2023 మే ఒకటో తేదీన మేడే సందర్భంగా కూలీలకు కాంట్రాక్టర్ సెలవు ఇచ్చారు. అదేరోజు రాత్రి కాంట్రాక్టరు కూలీలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. ఆ భోజనం సక్రమంగా లేదని వీరేష్ చెప్పడంతో పక్కనే భోజనం చేస్తున్న రాములు అనే యువకుడు గొడవకు దిగారు. దీంతో కర్రతో రాములు తలపై వీరేష్ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే రాములును స్థానికులు చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాములు భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు చిత్తూరు రెండో పట్టణ పోలీసులు వీరేష్‌పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసు గురువారం ఫస్ట్ ఏడీజే కోర్టులో వాయిదా ఉండగా, పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి రమేష్. వీరేష్ పై నేరం రుజువు కావడంతో 11 సంవత్సరాల జైలుశిక్ష, రూ.2000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసును ఏపీపీ లోకనాథరెడ్డి వాదించారు.

పావలా వడ్డీ రీయింబర్స్‌మెంట్



చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపీ, కలెక్టర్ తదితరులు

చిత్తూరు, జనవరి 18: ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోక ఇళ్లు కట్టుకోలేని మహిళలకు ప్రభుత్వం పావలా వడ్డీకే రుణాలకు సంబంధించిన వడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తం రూ.3.39 కోట్లను 25,736 మంది ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్ తాడేపల్లె నుంచి గురువారం వర్చువల్ విధానంలో బటన్‌నొక్కి ప్రారంభించగా, వీడియో ద్వారా కలెక్టరేట్ నుంచి పలువురు హాజరయ్యారు. కలెక్టర్ షన్మోహన్, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, మేయర్ అముద, హౌసింగ్ పీడీ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

ఎర్రప్పల్లె పంట పొలాల్లో గాయపడ్డ నెమలి



చౌడేపల్లె, జనవరి18: గాయపడి ప్రమాద స్థితిలో ఉన్న ఓ నెమలి ఎర్రప్పల్లె పంట పొలాల్లో రైతు సుబ్రహ్మణ్యరాజుకు దొరికింది. గురువారం శెట్టిపేట పంచాయతీ ఎర్రప్పల్లె సమీపంలో కాలు విరిగి లేవలేని స్థితిలో ఓ పెద్దనెమలి రైతు సుబ్రహ్మణ్యంరాజుకు కనిపించింది. గమనించిన ఆ రైతు కుక్కలు దాడి చేయకుండా రక్షించి, పశువైద్యధికారులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.

చిరుత దాడిలో నాలుగు మేకల మృతి



ఐరాల(కాణిపాకం), జనవరి 18: ఐరాల మండలం చెంగనపల్లె సమీపంలోని దుర్గంకొండలో బుధవారం రాత్రి చిరుత దాడి చేసి నాలుగు మేకలను చంపేసింది. గ్రామానికి చెందిన దామోదర్‌గౌడ్ తన మేకలను దుర్గం కొండలో ఉంచి మేపేవారు. రాత్రి సమయంలో మేకలను కొండపైనే మందగా వదిలారు. గురువారం ఉదయం వెళ్లి చూడగా నాలుగు మేకలు మృతి చెంది ఉన్నాయి. అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మేకలు మేపే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అంతదూరమా.. ఎవడ్రా పోయేది?

● విజయవాడ వెళ్లేందుకు జనం అనాసక్తత

చిత్తూరు రూరల్/కలెక్టరేట్, జనవరి 18: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లేందుకు జనం అనాసక్తి చూపారు. జిల్లా నుంచీ వెళ్లే బస్సులేవీ నిండకపోవడం గమనార్హం. జిల్లా నుంచీ విజయవాడకు జనాన్ని తరలించేందుకు 38 బస్సులు కేటాయించారు. అంటే ప్రతి మండలానికి ఒక బస్సును కేటాయించారు. అంతదూరం వెళ్లేందుకు ప్రజలు ఆసక్తి చూపలేదు. దీంతో చాలా మండలాల నుంచి ఆ ఒక్క బస్సు కూడా నిండలేదు. ఇక కుప్పం నుంచైతే ఖాళీగా వెళ్లినట్లు సమాచారం. మంత్రి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరులో సగం కూడా నిండలేదని తెలుస్తోంది. కాగా, విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు జిల్లా నుంచి గురువారం 38 ప్రత్యేక బస్సుల్లో సుమారు 1500 మంది వెళ్లినట్లు కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల విధులకు 23,288 మంది అవసరం

● ఈసీకి వివరించిన జిల్లా యంత్రాంగం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 18: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతోంది. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారుల నేతృత్వంలో యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఓ వైపు సిబ్బందికి శిక్షణ ఇస్తూనే మరో వైపున ఈవీఎం యంత్రాలు, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో ఎన్నికల విధుల నిర్వహణకు 23,288 మంది అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘానికి జిల్లా యంత్రాంగం నివేదించింది. పోలింగ్ విధులు, పర్యవేక్షణకు రిజర్వుతో కలిపి 17,358 మంది.. శాంతిభద్రతల పర్యవేక్షణ, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్ భద్రత తదితర అవసరాలకు 5930 మంది పోలీసుల సేవలు అవసరమని అభిప్రాయపడింది. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, పోలీసులకు సంబంధించి తప్ప మిగిలిన అన్ని కేటగిరీల్లో తగినంత సిబ్బంది అందుబాటులో ఉన్నారని నివేదించింది. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులను నియమించాలని సీఈసీ తీసుకున్న కీలక నిర్ణయంతో ఉపాధ్యాయులు సహా వివిధ శాఖల ఉద్యోగుల వివరాలు సేకరిస్తున్నారు.

కల్లూరు బడికి జాతీయ హరిత అవార్డు

● మూడోసారి కూడా పురస్కారంతో అభినందనల వెల్లువ





కల్లూరు ఉన్నత పాఠశాల ముఖద్వారం - పచ్చనిచెట్లతో ఆహ్లాదంగా పాఠశాల ఆవరణ

కల్లూరు, జనవరి 18: పులిచెర్ల మండలం కల్లూరు ఉన్నత పాఠశాల మూడోసారి జాతీయ స్థాయి హరిత పాఠశాలగా ఎంపికైంది. ఈ మేరకు న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగం నుంచి సమాచారం అందింది. ఈనెల 30న ఢిల్లీలో ఆ విభాగం డైరెక్టర్ సునీత సైరన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. 2018-19, 2019-20లోనూ ఇదే పాఠశాలకు జాతీయ హరిత పురస్కారం లభించడం విశేషం. పచ్చని చెట్లు, పూలమొక్కలతో పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. నీటిని వృథా చేయకుండా వినియోగించడం, విద్యుత్ ఆదా, చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చడం, పరిశుభ్రత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. కల్లూరు పాఠశాల విద్యార్థులకు దీపావళికి మట్టి ప్రమిదల వినియోగం, చవితి వేడుకల్లో ప్లాస్టిక్ అనర్థాలు, కిచెన్ గార్డెన్ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన ఇస్తుంటారు. కాగా, మూడవ పర్యాయం కూడా హరిత పాఠశాల అవార్డుకు కల్లూరు ఉన్నత పాఠశాల ఎంపిక కావడం వెనుక ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఉందంటూ నేషనల్ గ్రీన్ కోర్ డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర వారిని అభినందించారు. ఎన్‌జీసీ కార్యక్రమాలను మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా తీసుకోవడంతోనే అవార్డులు సొంతమవుతున్నాయని నేషనల్ గ్రీన్ కోర్ గ్రీన్ మాస్టర్ వెంకటసిద్దులు అన్నారు. ఎన్‌జీసీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి అమోఘమని హెచ్‌ఎం శ్రీవాణి తెలిపారు.

మంత్రి అండతో గ్రావెల్ దందా

● టీడీపీ ఇన్‌చార్జి భానుప్రకాశ్ ఆరోపణ



ఇళ్లత్తూరులో మాట్లాడుతున్న భానుప్రకాశ్

విజయపురం, జనవరి 18: విజయపురం మండలం మహారాజపురంలో గ్రావెల్ క్వారీ దందా జరుగుతోందని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాశ్ ఆరోపించారు. మండలంలోని ఇళ్లత్తూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి అండదండలతో రెవెన్యూ అధికారులు, పోలీసులు అక్రమ గ్రావెల్ క్వారీలను నడిపిస్తున్నారని విమర్శించారు. మహారాజపురం రెవెన్యూలో గ్రావెల్ క్వారీకి ఒక సర్వే నెంబరులో అనుమతి తీసుకొని ఎక్కడ గుట్టలు కనబడితే అక్కడ తవ్వేస్తున్నారని ధ్వజమెత్తారు. సర్వే నెంబర్లు 175/1, 175/2, 173/2, 175/3, 185/10లలో ప్రభుత్వం జీవనం కోసం భూ పంపిణీ చేసిన డీకేటీ భూముల్లో మట్టిని తరలించేశారని, అందులో మంత్రి, మంత్రి అన్నలు, అధికారులు పంచుకుంటున్నారని ఆరోపించారు. సర్వే నెంబరు 174/4లో డీకేటీ భూమిలో భూయజమానికి తెలియకుండా మట్టిని తరలించారని లబ్ధిదారురాలు కన్నీరు మున్నీరుగా విలపించినా అధికారుల చెవికి ఎక్కడం లేదన్నారు. మండలం నుంచి రోజుకు 600 టిప్పర్ల మట్టిని తమిళనాడుకు తరలిస్తుంటే ఏం చేస్తున్నారంటూ రెవెన్యూ అధికారులను ఆయన ప్రశ్నించారు. మండలంలో గ్రావెల్ సమస్యపై రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా వారు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. రోజులు ఇలానే ఉండవని, కాలం మారుతుందని, గ్రావెల్ మట్టి తీసిన ప్రాంతాలను రీసర్వే చేసి ఎక్కడ ఎంత బొక్కేశారో తిరిగి కట్టాల్సిన రోజులు, అధికారులు బోను ఎక్కే పరిస్థితి వస్తుందని స్పష్టంచేశారు. ఆ రోజు ఎవరూ మిమ్మల్ని కాపాడే పరిస్థితి ఉండదని అధికారులను హెచ్చరించారు. ఇకనైనా అధికారులు తీరు మార్చుకుని గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు రమేశ్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు బాలసుబ్రహ్మణ్యంరాజు, దశరథరాజు, పురుషోత్తం, మునిభాస్కర్‌రాజు, గుణభూషణమ్మ తదితరులు ఆయన వెంట ఉన్నారు.





ఎద్దుల పండుగను తిలకించేందుకు తరలివచ్చిన జనం - జనసమూహం మధ్య పరుగులు తీస్తున్న ఎద్దులు

కోలాహలంగా ఎద్దుల పండుగ

రామకుప్పం, జనవరి 18: రామకుప్పం పట్టణంలో గురువారం ఎద్దుల పండుగ కోలాహలంగా జరిగింది. స్థానిక రైతు సంఘం అధ్వర్యంలో జరిగిన ఎద్దుల పండుగను తిలకించేందుకు జనం పోటెత్తారు. మిద్దెలు, మేడలు మహిళలు, చిన్నారులతో నిండిపోయాయి. ఉదయం దిగువవీధిలోని ప్రధాన గ్రామదేవత గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకపూజలు చేసి, విశేష అలంకరణ చేశారు. మధ్యాహ్నం 3:15గంటలకు రైతు సంఘం వారు రెడ్డివీధి నుంచి దేవరెద్దులను ఊరేగించి, దిగువవీధి గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ దేవరెద్దులకు పూజలు చేసి, బరిలో పరుగులెత్తించారు. అనంతరం రైతులు తమ ఎద్దులను బరిలో పరుగులు తీయించారు. మెరుపు వేగంతో దూసుకెళ్తున్న ఎద్దులను యువకులు నిలువరించి, వాటికి నిర్వాహకులు కట్టిన లుంగీలను చేజిక్కించుకునేందుకు పోటీ పడ్డారు. లుంగీలను చేజిక్కించుకున్న యువకులు ఆనందోత్సాహాలంతో నృత్యాలు చేశారు. గ్రూపులుగా ఏర్పడ్డ యువకులు లుంగీలను చేజిక్కించుకునే విషయంలో పలుసార్లు వాగ్వాదం, స్వల్ప ఘర్షణ పడ్డారు. అక్కడే ఉన్న పెద్దలు జోక్యం చేసుకుని సర్ది చెప్పడంతో ఘర్షణలు సద్దుమణిగాయి.



లుంగీ కోసం ఘర్షణ పడుతున్న యువకులు

మహిళలకు ఉచిత శిక్షణా తరగతులు

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 18: తిరుపతిలోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కేంద్రం(మహిళ ప్రాంగణం)లో త్వరలో మహిళలకు టైలరింగ్, కారు డ్రైవింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మేనేజరు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు సంబంధించిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఆధార్‌కార్డు, 10వ తరగతి సర్టిఫికెట్, రేషన్‌కార్డు, 3పాస్‌పోర్టు సైజు ఫొటోలు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 11 నుంచి సాయంత్రం 5గంటల వరకు తిరుచానూరు రోడ్డులోని కార్యాలయంలో నేరుగా కానీ లేదా 0877-2238062నంబరును గాని సంప్రదించాలని కోరారు.

కుప్పం టీడీపీ నేత త్రిలోక్ ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు ఆరా

కుప్పం, జనవరి 18: కుప్పం టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు త్రిలోక్ ఆరోగ్య పరిస్థితి పై టీడీపీ అధినేత చంద్రబాబు ఆరా తీశారు. కొద్ది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన త్రిలోక్ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నాడు. ఆయన ఆరోగ్యం కాస్త కుదుటపడటంతో అతనిని కుటుంబ సభ్యులు బెంగళూరులోని నివాసానికి తరలించారు. ఇటీవల కుప్పం పర్యటనకు వచ్చిన చంద్రబాబు బెంగళూరులోని నివాసానికి వెళ్లి అతనిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అతడి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తిరిగి కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుప్పం టీడీపీ నేతలు సమాచారాన్ని చంద్రబాబుకు చేరవేయడంతో అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యం అందిస్తున్న డాక్టర్లతో చంద్రబాబు మాట్లాడారు. అతడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

రేపటి నవోదయ ప్రవేశపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 18: జిల్లాలోని 14 కేంద్రాల్లో శనివారం జరిగే నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి అర్హత పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఆర్వో రాజశేఖర్ తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పరీక్షల నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. ఈ పరీక్షలకు 2347 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరంతా 20న ఉదయం 9.30 గంటలకంతా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అనువుగా ఆర్టీసీ బస్‌సర్వీసులను అధికం చేయాలన్నారు. పరీక్షాకేంద్రాలకు తనిఖీ అధికారులుగా తహసీల్దార్లు, ఎంఈవోలను నియమించామన్నారు. సమావేశంలో నవోదయ ప్రిన్సిపాల్ గోవిందరావు, డీఈవో విజయేంద్రరావు, ఆర్టీసీ డీఎం రూపశ్రీ, కలెక్టరేట్ పరీక్షల విభాగ సూపరింటెండెంట్ వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి హుండీ ఆదాయం రూ.1.62 కోట్లు



ఐరాల(కాణిపాకం), జనవరి 18: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామికి హుండీ ద్వారా రూ.1,62,43,284 సమకూరినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో గురువారం స్వామి కానుకలను లెక్కించారు. 57 గ్రాముల బంగారు, 580 గ్రాముల వెండితో పాటు 964 యూఎస్‌ఏ, 60 ఆస్ట్రేలియా, 57 సింగపూర్, 10 కెనడా డాలర్లు, 60 ఇంగ్లాండ్ పౌండ్స్, 5 యూఏఈ దిర్హామ్స్, 1 మలేసియా రింగిట్స్, యూరో 60 యూరోలు లభించాయి. గో సంరక్షణ హుండీ ద్వారా రూ.9,098 లభించినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఏఈవోలు ఎస్వీకృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, సూపరింటెండెంట్లు కోదండపాణి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జనసేన అభ్యర్థి నేనే : డీకే చైతన్య



మీడియా సమావేశంలో చైతన్య

చిత్తూరు సిటీ, జనవరి 18: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం మేరకు చిత్తూరు నియోజకవర్గం జనసేనకు కేటాయిస్తే తానే ఎమ్మెల్యే అభ్యర్థినని దివంగత ఎంపీ డీకే ఆదికేశవులు మనవరాలు డీకే చైతన్య చెప్పారు. గురువారం చిత్తూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈనెల 25న ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల చేస్తారని, ఆతర్వాత తన కార్యాచరణను ప్రారంభిస్తానని తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, SHAIK MASTHAN VALI (Old Name) R/of # 7-24, Eguva Kuravanka, Ponnetipalem, Madanapalle T&M, Annamayya Dist, AP-517325. I have changed my name to KOLLA SHAIK MASTHAN VALLI (New Name) S/o KOLLA SHAIK MAHABOOB SAB.
AJT - 179853

CHANGE OF NAME
I, SHAIK NOWZIYA (Old Name) R/of # 7-24, Eguva Kuravanka, Ponnetipalem, Madanapalle T&M, Annamayya Dist, AP-517325. I have changed my name to KOLLA SAHIK NOWZIYA (New Name) W/o KOLLA SHAIK MASTHAN VALLI
AJT - 179854

WANTED
తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫిజియో డాక్టర్, వార్డు బాయ్స్ కావలెను. ఇంటర్వ్యూకు హాజరు కావలయును. సంప్ర. : 99494 23941, 70754 43683
AJT - X

WANTED
శ్రీ వినాయక వెంకటేశ్వర చెప్పల్స్ & రెడీమేడ్స్ RTC Bus Stand, తిరుపతి నందు పని చేయుటకు సేల్స్ బాయ్స్/ గర్ల్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం సంప్ర 9866867924
AJT - 6010

CHANGE OF NAME
I, Mohammed Saqalain (Old Name), R/o: 17-181-3-1, Subba Reddy Colony Lay Out, Madanapalle, Annamayya Dt, A. P. Do Here By Declired I Have Changed My Name As Shaik Mohammed Saqlain Ur Rahaman (New Name) S/o Shaik Mohammed Abdul Rahaman
AJT - 6011

CHANGE OF NAME
I, Naidu Kirankumar (Old Name), R/o: 13-37, Yenuguntala Palli VI, Cherlopalli PO, Chittoor (Md&dt), A. P. Do Here By Declired I Have Changed My Surname As Yenugunti Kiran Kumar Naidu (New Name) S/o Pandaiah Jegannadha Naidu
AJT - 6012

CHANGE OF NAME
I, Jyothisree Gouda (Old Name), R/o: 7-84, Bugga Street, Near Rainbow School, Renigunta, Tirupati Dt, A.P., Do Here By Declired I Have Changed My Name As Adapala Jyothisree Gouda (New Name) W/o Adapala Naveen
AJT - 6013

PLOT FOR SALE
తిరుపతి జిల్లా అప్పలాయగుంట గ్రామం ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో (1 నిమిషం వాక్) ఉత్తర ముఖం గల 120 అం. (40x108) సైట్ అమ్మబడును. 1 అం. రూ. 42,000/- మాత్రమే. కావలసిన వారు సంప్ర. : 93900 80854
AJT - 5996

WANTED
M.G.Brothers MF (Tafe) ట్రాక్టర్ Showroom వి.కోట, కుప్పం, మదనపల్లె, పీలేరు నందు పని చేయుటకు Sales Executive's supervisors మరియు మెకానిక్స్ కావలెను Salary 20K To 25K
Ph : 9133390990, 9848877473
AJT - 6002

అమ్మకమునకు / For SALE
భీమవరం బెస్ట్ బ్రీడ్ జాతి పుంజులు, పెట్టెలు, పిల్లల కోళ్లు అమ్మబడును. ఫోన్ సంప్ర : సెల్ : 91105 54556.
AJT-179564

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్. షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 150694

WANTED
ఆఫీస్ బాయ్ & ప్యాకింగ్ హెల్పర్-జీతం: 11,500, PF & ESI. సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్ & మార్కెటింగ్ ఆఫీసర్ జీ 15,000 తిరుపతిలో కావలెను. సంప్ర. : 99891 39239, 89040 40900.
AJT - 1630

VRK వాటర్ ప్రూఫింగ్
★ స్లాబ్, బాత్ రూమ్స్, సైడ్ వాల్స్, ఓపెన్ టెర్రస్, ట్యాంక్ ఎటువంటి బిల్డింగ్ లీకేజీలైనా కెమికల్స్ టెక్నాలజీతో 10 సం. గ్యారంటీతో చేయబడును.
సంప్ర: Ph:9059265114
AJH-1114

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

మనం బోర్లలో నీళ్ళు చూస్తే ఈ తరం బాటిళ్లలో నీళ్ళు చూస్తోంది

కేంద్ర సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్



వర్క్‌షాప్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్



స్టాళ్లను తిలకిస్తున్న మహిళలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 18: మన తాతలు నదులు, కాలువలు చూస్తే, మన తండ్రులు బావులు, బోర్లు చూశారనీ, మనం బోర్లలో నీళ్ళు చూస్తే ఈ తరం బాటిళ్లలో నీళ్ళు చూస్తోందని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో కట్టెల కోసం అడవికి వెళ్లినట్టు, నీటి కోసం కూడా వెళ్ళాల్సిన కాలం వస్తుందన్నారు.అందరూ ఆలోచించకపోతే భవిష్యత్తు తరాలు కన్నీళ్ళు చూసే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.రాబోయే ప్రమాదాన్ని గుర్తించి రూ. 2 వేల కోట్లతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామ స్థాయిలో నీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఆరోగ్యకర భవిష్యత్తు దిశగా ఆరోగ్యకర గ్రామం అంశంపై తిరుపతిలోని మహిళా యూనివర్సిటీలో మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాటిల్ మాట్లాడుతూ దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్ చేయడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు చెప్పారు.రాబోయే రోజుల్లో దేశ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడానికి సర్పంచుల సూచనలు విలువైనవిగా పరిగణించే అవకాశం ఉంటుందన్నారు.అభివృద్ధి నమూనా రూపకల్పనలో సర్పంచ్ కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు.దేశాభివృద్ధిలో సర్పంచుల, స్వయం సహాయక సంఘాల మహిళల భాగస్వామ్యం విలువైన చేర్పు అన్నారు.ఆరోగ్యం, ఆయుష్, స్త్రీ, శిశు అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, యువజన వ్యవహారాలు, పాఠశాల విద్య మొదలైన శాఖల కార్యదర్శుల సహకారం అవసరమని తెలిపారు. గ్రామ ఆరోగ్య ప్రణాళికను రూపొందించేందుకు వీరంతా కృషి చేయాలన్నారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులను ఈ వర్క్‌షాప్ ద్వారా ఒక్క చోటకు చేర్చగలిగామన్నారు. మూడు రోజుల పాటు ఈ వర్క్‌షాప్‌లోని చర్చాగోష్ఠి, సమాలోచన ద్వారా భవిష్యత్తు ప్రణాళికను పటిష్ఠంగా రూపొందించుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సూర్యకుమారి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, సీఈవో ప్రభాకరరెడ్డి, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, అడిషనల్ సెక్రటరీ చంద్రశేఖర్ కుమార్, జాయింట్ సెక్రటరీ వికాస్ ఆనంద్, జేసీ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

పలు రాష్ట్రాల ప్రతినిధులు హాజరు

హెల్త్ విలేజ్ వర్క్‌షాప్‌కు వివిధ రాష్ట్రాల నుంచి సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వైద్య అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బుడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన గ్రామాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పటిష్ఠంగా అమలు చేస్తోందన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానించి అనేక నిర్మాణాలు చేపట్టామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించామన్నారు. పారిశుధ్యం వైపు దృష్టి సారించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

వర్క్‌షాప్ ప్రాంగణంలో ఆరోగ్య గ్రామాల రూపకల్పనకు సంబంధించిన వ్యూహాలు, విధానాలు, చర్యలు, పద్ధతులు, నమూనాలను ప్రదర్శించారు. ఆప్కో వారి చేనేత వస్త్రాలు, టీటీడీ పంచగవ్య ఉత్పత్తులు, ఐసీడీఎస్ వారి పోషకాహార పదార్థాలు, డీఆర్‌డీఏ, శ్రీకాళహస్తికళంకారి, మాధవమాల కొయ్యబొమ్మలు, మహిళ రైతుల ఉత్పత్తులు, ఎర్రమరెడ్డిపాళెం రాగి పాత్రలు, విజయనగరం ప్రాంతానికి చెందిన చిరు ధాన్యాలు, నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతంలో చెక్కతో తయారు చేసిన ఆహార పదార్థాలు, ఆయుష్మాన్ భారత్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రదర్శనలు వంటివి సందర్శకులను ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సూర్యకుమారి పర్యవేక్షించారు.

ప్రతినిధుల మధ్య విస్తృత చర్చ

రక్త హీనత, వయోభారంగలవారి పరిస్థితులు, అవసరాలపై ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. వీరికి అందించాల్సిన వైద్య సేవలు, ఫ్యామిలీ ప్లానింగ్‌పై చర్చించి పలు తీర్మానాలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భిన్న వాతావరణ, సామాజిక, ఆర్థిక పరిస్థితుల గురించి పరస్పరం చర్చించుకున్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

● ఘనంగా టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి ● నివాళులర్పించి సేవా కార్యక్రమాల్లో టీడీపీ శ్రేణులు


ములకలచెరువులో అన్నదానం చేస్తున్న శంకర్‌యాదవ్


మదనపల్లెలో అన్నదానం చేస్తున్న దొమ్మలపాటి


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మధుబాబు, రామకృష్ణాచారి

మదనపల్లె టౌన్, జనవరి 18: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగపురుషుడు అని మదనపల్లె టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె పట్టణం, మండలంలో పలు చోట్ల ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రామారావు విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబునాయుడు ప్రజలకు సేవలందిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్థానిక కమ్మవీధిలో మున్సిపల్ కౌన్సిలర్ తులసి, రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి రాటకొండ మధుబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని సీటీఎం క్రాస్‌రోడ్డు వద్ద మండల అధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు, చల్లా నరసింహులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, దొమ్మలపాటి రమేశ్, జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు పేదలకు అన్నదానం చేశారు. స్థానిక బెంగళూరు బస్టాండు వద్ద మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కార్యాలయంలో మైనారిటీ నేత నాగూర్‌వలి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో దొమ్మలపాటి యశశ్విరాజ్, చాణుక్యతేజ, ఎస్‌ఏ మస్తాన్, ఆర్‌జే వెంకటేశ్, భవానిప్రసాద్, పఠాన్ ఖాదర్‌ఖాన్, నాదెళ్ల అరుణ్‌తేజ, రెడ్డిశేఖర్, దొరస్వామినాయుడు పాల్గొన్నారు.

ములకలచెరువులో: తెలుగుజాతి ఆత్మగౌరవం స్వర్గీయ ఎన్టీఆర్ అని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి జి.శంకర్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక బస్టాండు సర్కిల్‌లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, జనసేన ఇన్‌చార్జి పోతుల సాయినాధ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నేతలు కేవీ రమణ, చెన్నకిష్టా, సుధాకర్‌నాయుడు, కేశవులు, నాయకులు బసివి చంద్ర, కట్టా హరినాథ్, రమణ, చాంద్‌బాషా, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కురబలకోటలో: టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధనకు పాటుపడాలని మండల అధ్యక్షుడు వైజీ సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు, చేనేతనగర్ గ్రామాల్లో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు భూమిరెడ్డి, తిమ్మరాయుడు, వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ సురేంద్ర, మాజీ సర్పంచ్ రమణ, విశ్వనాథ్, సదాశివ, నాగరాజరెడ్డి, నజీర్, షబ్బీర్, భయ్యారెడ్డి, చిన్నప్పరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ శంకర్‌యాదవ్ కొనియాడారు. గురువారం మండల కేంద్రమైన పీటీఎంలో జరిగిన ఎన్టీఆర్ 28 వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ములకలచెరువు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంపతికోట కిట్టన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు గూటం ఈశ్వరప్ప, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ సాయినాథ్, మండల అధ్యక్షుడు శంకర, టీడీపీ మండల కార్యదర్శి శివానంద, మండల అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ హరి, ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామకమిటీ అధ్యక్షుడు ఆదినారాయణ టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూర్తి తారకరామారావు వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక గాంధీ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి వాల్మీకిపురం టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాలలో పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, పీలేరు మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్, మాజీ ఎంపీపీ సురేంద్రవర్మ, నాయకులు కోసూరి చంద్రమౌళి, రాజేంద్రాచారి, భాస్కర్‌నాయుడు, డిష్ బ్రదర్స్, కువైట్ సయ్యద్ బాషా, తెలుగు యువత చాను, మహిళా నాయకురాలు స్వర్ణలత, కేకేనాయుడు, అడ్వకేట్ రమణ, ఆనంద్, సురేష్, రామాంజులురెడ్డి, ఈశ్వర్, సాదిక్, హనీఫ్, సైదు, సయ్యద్‌అమీర్ పాల్గొన్నారు.

కలకడలో: మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని కలకడలో టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్, పొత్తూరి ప్రభాకర్‌నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, బరకం శ్రీనివాసులరెడ్డి, కోట రమణ, టీవీ స్వామి, కాంతారావు, చంద్రమోహన్, త్యాగరాజు, విశ్వనాథ్, రమణనాయుడు, తారకేశ్వర, బాలాజి గౌడ్, జిలానీ, నౌషాద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

నిమ్మనపల్లిలో: టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు, లక్ష్మన్న, మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ ఎంపీపీ రెడ్డెప్పరెడ్డి మాట్లాడుతూ సినిమారంగంతో పాటు రాజకీయాలలో ఎన్టీఆర్ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లిఖార్జున, రామక్రిష్ణ, మురళి, శ్రీనివాసులు, రాజన్న, శ్రీపతి, సూర్యప్రకాశ్, విజయ్, గోపి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

గుర్రంకొండలో: టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని ఆపార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బస్టాండులో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్‌కుమార్, నౌషాద్ అహ్మద్, హరిప్రసాద్‌నాయుడు, ఖలపతి, చలమారెడ్డి, మహాత్మారెడ్డి, బయ్యారెడ్డి, చంద్రబాబు, జయప్రకాశ్, క్రాంతి, విజయ్‌కుమార్, సుధాకర్, శేఖర్, చిన్నప్ప, వెంకట రమణ, ఓబుల్‌రెడ్డి, రామాంజులు, ప్రసాద్ పాల్గొన్నారు.

పీలేరులో: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని గురువారం పీలేరులోని టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తిరుపతి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకుని వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని ప్రతిజ్ఞ పూనారు. టీడీపీకి చెందిన యువనాయకుడు జెట్టి దుర్గాప్రసాద్ స్థానిక శ్రీలక్ష్మీ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ముబారక్, గిరి నాయుడు, వెంకటరమణ నాయక్, కేజీఎస్ రెడ్డిబాష, పురం రామ్మూర్తి, జయన్న, లక్ష్మీకర, బాబ్జిరెడ్డి, షౌకత్ అలీ, చాను, రాజా, రెడ్డిముని, హరినాథ్, బుజ్జు, సుభాష్, ఎన్టీఆర్ నఫీస్, ఖాదర్ పాల్గొన్నారు.

రామసముద్రంలో: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని మండల టీడీపీ అధ్యక్షుడు విజయ్‌కుమా ర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి, చిన్నస్వామి, రాజేష్, మాజీ సర్పంచ్‌లు కృష్ణంరాజు, బందేల శివ, రాజంపేట క్లస్టర్ ఇన్‌ఛార్జి సీతప్ప, మాజీ జడ్పీటీసీ శివశంకర్, టేకుపల్లి వెంకటరమణ, చంద్రప్ప, రాజేంద్ర, కొత్తూరు రమణ, శ్రీనివాసులు, డాక్టర్ శివ, బోయ రమణ, వాల్మీకి కిట్టా, శ్రీకాంత్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో: బి.కొత్తకోట పట్టణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 28 వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జ్యోతి బస్టాండు కూడలిలో ఎన్టీ ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుడుం శ్రీనివాసులు, ఎండీమస్తాన్, షమీవుల్లా, సుకుమార్, దేరంగుల నారాయణ, కనకంటి ప్రసాద్, బంగారు వెంకట్రమణ, పద్మనాభం, ఓబులేసు, శ్రీనాథ్, రియాజ్ అలీ ఖాన్, బండి రమణ, తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో: టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమాలను గురువారం కలికిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్, జనార్దన, జ్ఞానమూర్తి, వెంకటనారాయణరెడ్డి, మునాఫ్, అక్బర్, సైఫుల్లా, శివ, అల్లాబక్ష, లాలూ సాహెబ్, షావలీ, మల్లయ్య, రఫీ, మజీద్ సాహెబ్, ఆలీ, పురుషోత్తం పాల్గొన్నారు.


పీలేరు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టీడీపీ శ్రేణులు



కలకడ, నిమ్మనపల్లెలో నివాళులర్పిస్తున్న నేతలు



బి.కొత్తకోట కురబలకోటలలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు

రా..కదలిరా.. సభను దిగ్విజయం చేయాలి


నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన రామాపురం యువకులు

కలికిరి, జనవరి 18: రా.. కదలి రా.. సభను విజయవంతం చేసేందుకు మదనపల్లె, తంబళ్లపల్లె టీడీపీ నాయకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సూచించారు. గురువారం నగరిపల్లెలో ఆయనను కలిసిన ఆ రెండు నియోజకవర్గాల టీడీపీ నాయకులతో ఆయన సభ విజవంతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. పీలేరులో ఈ నెల 24న జరుగనున్న సభకు కార్యకర్త స్థాయి నుంచి నాయకులందరూ సమష్టిగా జనాన్ని సమీకరించేందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు, రాజంపేట పార్లమెంటు బీసీ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, యాలగిరి దొరస్వామి నాయుడు, గుత్తికొండ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన గుర్రంకొండ మండల యువకులు

కలికిరి, జనవరి 18: గుర్రంకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సమక్షంలో నగరిపల్లెలో టీడీపీలో చేరారు. యువకులందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి ఈ నెల 24న పీలేరులో జరుగనున్న రా.. కదలి రా సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సర్పంచు ఆనంద, ప్రభాకర, రమణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో 'పవనన్న వైపు అడుగులేద్దాం' కార్యక్రమం


పీలేరులో మాట్లాడుతున్న జనసేన నేత షైఫోర్స్ మహేశ్

పీలేరు, జనవరి 18: జనసేన పార్టీని బలోపేతం చేసే క్రమంలో ఈ నెల 21న పీలేరులో 'పవనన్న వైపు అడుగులేద్దాం' కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షైఫోర్స్ మహేశ్ తెలిపారు. పీలేరులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధమైన యువత కోసం ప్రతి నియోజకవర్గంలోనూ 'పవనన్న వైపు అడుగులేద్దాం' కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా ఈ నెల 21న పీలేరు మండలం మొరవవడ్డిపల్లె శ్రీవారి కళ్యాణ మంపడంలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేయడానికి తమ అధినేత టీడీపీతో పొత్తు పెట్టుకున్నారని, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ తమ పార్టీ శ్రేణులు టీడీపీ శ్రేణులతో కలిసి ఇప్పటికే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయన్నారు. సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మండల అధ్యక్షుడు మోహనకృష్ణ, ప్రముఖ న్యాయవాది చంద్రశేఖర్, జనసైనికులు కామిశెట్టి సుధాకర్, గజేంద్ర, నరేశ్, నవీన్, హరీశ్, గౌస్, మున్నాపాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులిచ్చినా.. ఆగని అంగన్వాడీల నిరసనలు


షోకాజ్‌కు సంజాయిషీ పత్రాలు చూపిస్తూ అంగన్వాడీల నిరసనలు

మదనపల్లె టౌన్, జనవరి 18: అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి, షోకాజ్ నోటీసులు ఇచ్చినా సమ్మె విరమించమని అంగన్వాడీలు నిరసన చేశారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరవధిక సమ్మె 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్‌నోటీసులకు సమాధానం చెప్పాల్సిన చివరి రోజు కావడంతో అంగన్వాడీలు మూకుమ్మడిగా ప్రభుత్వానికి సంజాయిషీ పత్రాలు పంపించారు. తమ డిమాండ్ల సాధనలో ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

తంబళ్లపల్లెలో: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ప్రతినిధులు ఉమాదేవి, కరుణశ్రీ, సరస్వతీ, గౌరి, శివమ్మ అన్నారు. తంబళ్లపల్లెలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 38వ రోజుకు చేరుకుంది. సమ్మెలో బాగంగా అంగన్వాడీలు తంబళ్లపల్లె మూడు రోడ్ల కూడలిలో సమ్మె శిబిరం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శిబిరం నుంచి తమ సమస్యలు పర్కిరించాలని, జీవో నెం:2 రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఐసీడీఎస్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి షోకాజు నోటీసులకు సమాధాన పత్రాలను ఐసీడీఎస్ అధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండ్యం మండలాల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: తమ సమస్యలు పరిష్కరించాలని గత 38రోజులుగా సమ్మె బాటపట్టి మోకరిల్లి వేడుకుంటున్నా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కనికరం కూడా లేకుండా పోయిందని అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులు పట్టి మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వం దిగి వచ్చే దాకా తమ సమ్మె విరమించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ లీడర్లు భూకైలేశ్వరి, అమ్మాజీ, ప్రసన్న, లక్ష్మీనరసమ్మ, దేవసేన, రెడ్డిరాణి, కలికిరి, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు.


సూపర్‌వైజర్లకు సమాధాన పత్రాలు అందజేస్తున్న అంగన్వాడీలు

బి.కొత్తకోటలో: ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జారీ చేసిన నోటీసులు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తించవని యూనియన్ నాయకురాళ్లు శ్రీవాణి, కుమారి, చాంద్‌బీలు పేర్కొన్నారు. బి.కొత్తకోట ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 38వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు హాజరైన అంగన్వాడీ కార్యకర్తలు తమకు పోస్టు ద్వారా అందిన నోటీసులకు సమాధానంగా ఒక పత్రాన్ని ఆయా కార్యకర్తల సంతాకాలతో సీడీపీవో కార్యాలయంలో అందుబాటులో ఉన్న సూపర్‌వైజర్లకు అందించారు. ప్రభుత్వం ఎన్ని విధాలుగా భయపెట్టినా జీతాలు పెంచే వరకు సమ్మె ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో బి.కొత్తకోట, పీటీఎం, ములకలచెరువు మండలాల పరిధిలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

దిగివచ్చిన పులిచెర్ల నాయకులు!

● పీలేరు ఆసుపత్రికి కొత్త మెషీన్ల అప్పగింత

పీలేరు, జనవరి 18: పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 17వ తేదీ రాత్రి వీరంగం సృష్టించిన చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఈ.రామిరెడ్డిగారిపల్లెకు చెందిన కొంత మంది వైసీపీ సానుభూతిపరులు ఎట్టకేలకు దిగొచ్చారు. మద్యం మత్తులో వారు ధ్వంసం చేసిన ఈసీజీ, సక్షన్ మెషీన్ల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసి గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు అప్పగించారు. ఆ రోజున ఆసుపత్రిలో జరిగిన ఘటనపై 'ఆంధ్రజ్యోతి'లో ఈ నెల 18న 'రణరంగమైన పీలేరు ప్రభుత్వాసుపత్రి' అన్న శీర్షికన వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఆ రోజు రాత్రి వైద్యులపై దౌర్జన్యం చేయబోయిన వారితో క్షమాపణ చెప్పిస్తామని, క్షమాపణలతో సరిపుచ్చుకోవాలని ఆసుపత్రి వర్గాలతో రాయబారం నడిపారు. అయితే ఆసుపత్రిలో ధ్వంసమైన ఈసీజీ, సక్షన్ మెషీన్లను కొత్తవి ఏర్పాటు చేస్తేగానీ తాము క్షమాపణలు స్వీకరించబోమని ఆసుపత్రి వర్గాలు పట్టుబట్టడంతో వారు కొత్త మెషీన్లు కొనుగోలు చేసి అందజేశారు. దీంతో ఈ వివాదం సద్దుమణిగినట్లైంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో విధ్వంసం సృష్టించడం అనాగరికమన్నారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం సాధ్యం


విజేత అడ్డగల్లు జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతి అందిస్తున్న మద్దిరెడ్డి

మదనపల్లె టౌన్, జనవరి 18: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం సాధించవచ్చని తంబళ్లపల్లె మల్లయ్యకొండ ఆలయకమిటీ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిప్పిలి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ ముగిసాయి. 18 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనగా చిప్పిలి జట్టు, కర్నాటక రాష్ట్రం అడగల్లు జట్టు ఫైనల్స్‌లో తలపడ్డాయి. 25-20 స్కోరుతో అడగల్లు జట్టు విజేతగా నిలవగా, చిప్పిలి జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్టుకు ట్రోఫీ రూ.12వేలు నగదు బహుమతి, రన్నర్స్ జట్టుకు ట్రోఫీ రూ.6వేలు నగదు మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.వెయ్యి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, జడ్పీటీసీ సభ్యుడు ఉదయకుమార్, కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్ రెడ్డి, రిటైర్డ్ వీఆర్‌వో జగన్నాథరెడ్డి, శశికుమార్, చిన్నా, వేణు, శివారెడ్డి, హనుమంతురెడ్డి, నాగిరెడ్డి, నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు.

మాయావతిని కలిసిన బీఎస్పీ నేత గౌతమ్‌కుమార్

మదనపల్లె అర్బన్, జనవరి 18: బహుజన్ సమాజ్‌పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయావతిని గురువారం ఢిల్లీలో బీఎస్పీ రాష్ట్రఉపాధ్యక్షుడు గౌతమ్‌కుమార్ కలిశారు. అనంతరం ఆయన బీఎస్పీ రాజ్యసభ సభ్యుడు రాంజీగౌతమ్, ఏపీ సెంట్రల్ కోఆర్డినేటర్ ఎం, బాలయ్యలతో సమావేశం అయ్యారు. త్వరలో మాయావతి ఏపీకి రానున్నట్లు తెలిపారు.

ఇంటి బిల్లు ఎప్పుడిస్తారో.. చెప్పండి

గుర్రంకొండ, జనవరి 18: ఇళ్లు నిర్మించుకొని నెలలు గడుస్తున్న లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు తిప్పుకొంటున్నారని వారికి బిల్లులు ఎప్పుడిస్తారో చెప్పాలని ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి ఏఈ కనకరాజుపై మండిపడ్డారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల మీట్ జరిగింది. మండలంలోని నడిమిఖండ్రిగ పంచాయతీలో పేదలు నిర్మించుకొన్న జగనన్న గృహాలకు బిల్లులు ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు ఇళ్లు పూర్తైన తరువాత ఇచ్చే చివరి బిల్లు రూ.8 వేలు ఇస్తే మిగిలిన బిల్లులు ఎవరు ఇస్తారని నిలదీశారు. గెరికుంటపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కోడి గుడ్లు ఇవ్వడం లేదని సీడీపీవో భారతిని అడిగారు. భూముల రీసర్వేలో తప్పులను సరిదిద్దాలని పలువురు సభ్యులు తహశీల్దార్ ఖాజాబీని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

చట్టాన్ని పరిరక్షించాల్సిన పోలీసులు అందుకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నందున ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది. పొన్న్యూటి పాళ్యం గ్రామం, సర్వే నెం. 420/1, పూరా విస్తీర్ణం 5ఎ.15 సెంట్లు, సర్వే నెం. 420-2, 1ఎ-40 సెంట్లు ఆస్తి నాదేళ్ళ వెంకటస్వామి నాయుడు, తండ్రి నాదేళ్ళ రవణప్ప, డి.నెం. 1-102-సి1, బోయపాటి శ్రీనివాసులు నాయుడు, తండ్రి లేట్ బోయపాటి రామన్న, జె.కరుణాకర్ నాయుడు, తండ్రి గోపాల్ నాయుడు, సత్రసాల రమేష్, తండ్రి లేట్ సత్రసాల రంగయ్య, నెహ్రూ బజార్, Opp. ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు సత్రసాల చంద్రశేఖర్, తండ్రి లేట్ సత్రసాల సుబ్బరాజు, వగైరాలు యస్.నెం. 420, పూరా విస్తీర్ణం 35 ఎక - 10 సెంట్లును ప్రభుత్వం వారు Spitting of జాయింట్ పట్టా 1965 ప్రకారం సబ్ డివిజన్ చేస్తే సర్వే 420-1, 5ఎ.15 సెంట్లు, సర్వే 420-2, 1ఎ-40 సెంట్లు పై కనిన కనబరిచిన వ్యక్తులకు మరియు ఇతరుల భాగస్తులకు మాత్రమే కేటాయించడం జరిగింది మరియు పై కనిన వ్యక్తులు వెంకటేష్ అయ్యంగార్, తండ్రి లేట్ సుబ్రమణ్యం గారు సబ్ డివిజన్ అయిన పింమ్మట యస్.నెం. 420-4లో డాక్యుమెంట్ నెం. 4130/2001 ప్రకారం 242.95 Square Yards మాత్రమే కొన్నాడు. అతనికి సర్వే నెం. 420-1 మరియు 420-2లో ఎలాంటి హక్కు లేదు. ఇది ఇలా ఉండగా పోలీసుల సహాయంతో సర్వే 420-1&2లో 22-1-2024లో ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకుండానే ప్రతిష్ఠించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇది వరకే పోలీసు వారు, తహసీల్దారు వారు మదనపల్లి వెంకటేష్ అయ్యంగార్ ఆక్రమించుటకు జరిపిన ప్రయత్నాన్ని వీడియోగ్రాఫ్ వాయిస్ కూడా చేసి పోలీసువారిపై మరియు తహసిల్దారుపై చర్య తీసుకోమని ఉన్నతాధికారులకు 19.07.2023న పంపడం అయినది. ఇది ఇలా ఉండగా DSP మదనపల్లి వారు వెంకటేష్ అయ్యంగార్ గారు మాటలకు లోబడి ఎలాంటి కోర్టు ఆర్డర్ లేకుండా వెంకటేష్ అయ్యంగార్ గారికి చట్ట వ్యతిరేకంగా సహాయం అందిస్తున్నాడు. DSP మదనపల్లి వారు తన ప్రవర్తన మార్చు చేసుకోకుంటే Honorable High Courtలో Contempt of తిరిగి మరియు రిట్ పిటీషన్ DSP మదనపల్లి వారిపై చర్య తీసుకొనుటకు వేయడం కూడా జరుగును.

ఇది ఇలా ఉండగా WP No. 20305 / 2023, 2395 / 2021లో పోలీసు వారు జోక్యం చేసుకోకూడదని Honorable High Court వారు పోలీసులపై ఉత్తర్వులు సైతం జారీ చేయడం అయినది.

G.M.REDDY, M.Com, LL.B., Y.Manohar Reddy, B.Com, B.L., G.Mallikarjuna, M.Com, LL.B., K.Srinivasulu, B.A., LL.B., Advocates, Madanapalle - 517325

నిబంధనలు పాటించాలి

మదనపల్లె అర్బన్, జనవరి 18: ఆర్టీసీ ఉద్యోగులు రవాణా నిబంధనలను పాటించాలని టూడిపో మేనేజర్ నిరంజన్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక టూడిపో గ్యారేజ్ గేటు వద్ద ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు రవాణా అధికారుల సూచనల ప్రకారం బస్సులను నడపాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామమూర్తి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైభవంగా కనుమ సంబరాలు

వాల్మీకిపురం, జనవరి 18: పట్టణంలో కనుమ పండుగ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. పశువులకు విశేష అలంకరణలు గావించి పూజలు చేశారు. అనంతరం స్థానిక పింగాణీ ఫ్యాక్టరి, సాయిబాబా నగర్‌లో ఏర్పాటు చేసిన కాటమరాజు ప్రాంతాలకు పశువులను ప్రదర్శనగా తీసుకెళ్లి వేడుకలు నిర్వహించారు.

నిమ్మనపల్లిలో: నిమ్మనపల్లి, ఎర్రప్పగారిపల్లె, దేవళంకురువపల్లె తదితర గ్రామాలలో గురువారం కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను ప్రత్యేకంగా అలంకరించి చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లారు.

కలికిరిలో: మండల వ్యాప్తంగా గురువారం అనేక గ్రామాల్లో పశువుల పండుగను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులను అలంకరించి చిట్లాకుప్పల వద్దకు తీసుకొచ్చి కాటమ దేవరకు పూజలు చేశారు.

పాడి ఆవుల చోరీలు

రామసముద్రం, జనవరి 18: మండలంలో రెండు రోజులుగా పాడి ఆవులు వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. గత మంగళవారం రాత్రి తిరుమలరెడ్డిపల్లికు చెందిన బి.హరీష్ అనే రైతుకు చెందిన ఓ పాడి ఆవును అపహరించుకుపోయారు. ఈ ఆవు సుమారుగా రూ.లక్ష విలువ చేస్తుందని రైతు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన రైతు వెంకటప్పకు చెందిన ఆవును దొంగలు ఆపహరించుకుపోయారు. అయితే విషయం తెలుసుకున్న గ్రామస్తులు ద్విచక్ర వాహనాలలో వెతకడం ప్రారంభించారు. ఇది పసిగట్టిన దొంగలు ఆవును గ్రామం పక్కనున్న ముళ్ల పొదలలో వదిలి పారిపోయారు. ఈ ఆవు విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని అంచనా. ఆవు చోరీలతో రైతులు భయపడుతున్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన జయచంద్రారెడ్డి



ములకలచెరువు, జనవరి 18: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును తంబళ్ళపల్లె నియోజకవర్గ టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డికి కలిశారు. గురువారం ఆయన తన బావ మంత్రి గిరిధర్‌రెడ్డితో కలిసి అచ్చెన్నాయుడిని కలిశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పీలేరులో జరిగే రా.. కదిలిరా బహిరంగ సభ విజయవంతం చేయాలని పలు అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా శాయశక్తులా కష్టపడి పనిచేస్తానని జయచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

టీడీపీ, జనసేన పార్టీలను ఆదరించండి

నిమ్మనపల్లి, జనవరి 18: టీడీపీ, జనసేన పార్టీలను ఆదరించాలని జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రామ్‌దాస్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తవళం గ్రామ పంచాయతీలో పల్లె బాట కార్యక్రమంలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీలను గెలిపించాలన్నారు. మండల అధ్యక్షుడు ప్రదీప్‌సింగ్, నాయకులు రాజన్న, శ్రీపతి, రెడ్డెప్ప, సరోజమ్మ, ప్రసాద్, శివరామ్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై కేంద్ర ప్రభుత్వం దృష్టి

పీలేరు, జనవరి 18: దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పీలేరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ పొత్తూరి శ్రీకాంత్ తెలిపారు. పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముగింపు సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలకు సాయం చేయాలన్న ఏకైక లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన, విశ్వకర్మ, ఉజ్వల్ వంటి 18 పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటరమణ, వెంకటాద్రి, సుధారాణి, అన్నయ్య, పీలేరు సర్పంచ్ జీనత్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు షామియాన షఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా .. నలుగురికి తీవ్రగాయాలు

పెద్దతిప్పసముద్రం జనవరి 18 : ఆటో బోల్తా పడి నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పులగంటివారిపల్లె, బురుజుపల్లెకు చెందిన పది మంది మహిళలు పొలం పనుల నిమిత్తం కూలీకి ఓ ఆటోలో ఉదయం పులగంటివారిపల్లె నుంచి బయలుదేరారు. ఈ క్రమంలో బొంతలపల్లె మిట్ట సమీపంలో ఆటోకు ఓ జింక ఉన్నట్టుండి వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పులగంటివారిపల్లెకు చెందిన సిద్దమ్మ (50), నాగరత్నమ్మ, శంకరమ్మ, లక్ష్మీదేవి, రామలక్ష్మీ, రెడ్డెమ్మ లకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనం ద్వారా బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వారిని పరిక్షించి తీవ్రంగా గాయపడిన సిద్దమ్మను మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేసినట్లు స్థానికులు తెలిపారు.

చిరిత్స పొందుతూ ఉపాధ్యాయుడు మృతి

మదనపల్లె టౌన్, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు(52) గురువారం మృతి చెందారు. మదనపల్లె పట్టణం అంగళ్లు జడ్పీ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీనివాసులు తన కుమారుడు బిపిన్‌తో కలసి ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తుండగా ప్రమాదం జరిగింది. దీంతో శ్రీనివాసులును తిరుపతిలోని ఓ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. తాలూకా సీఐ శేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్టీయూ నాయకులు వారిని పరామర్శించారు.